18 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శనివారం 5 అక్టోబర్ 2024 పేజీలు : 13


## సీఎంకు కోటి రూపాయల చెక్కు అందజేత



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (అక్టోబరు04) : రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయ నిధికి ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు కోటి రూపాయల చెక్కును సీఎంకు అందజేశారు.

మిగతా 2లో

## ఇంద్రన్న ఆశయాలను కొనసాగిస్తాం

### కౌకుంట్ల గ్రామంలో ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల సమర్పించిన సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 04): ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు తెలంగాణ టైగర్ పటోళ్ల ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా కౌకుంట్ల గ్రామంలో ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసినా రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి నివాళి అర్పించారు.

ఈ కార్యక్రమంలో ఇంద్రారెడ్డి తనయులు కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, తో కలిసి మీర్పేట్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొ రేషన్లో బలం బలగంతో ఘన నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.... తరాలు మారిన యుగాలు గడిచిన ఇంద్రాటికి అమరులే అని కొనియాడారు. మిగతా 2లో

## చిన్న గల్లీలో.. పెద్ద నిర్మాణం..

- బీటీఎస్ కాలనీలో అనుమతులకు మించి భవన నిర్మాణం
- అనుమతులు ఒకలా.. నిర్మాణం మరోలా కొనసాగుతున్న వైనం
- నిర్మాణదారునిపై మండిపడుతున్న స్థానికులు
- నిర్మాణదారుడు ఓ ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు..?



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04): వికారాబాద్ పట్టణంలోని బీటీఎస్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా ఓ భవన నిర్మాణం కొనసాగుతుంది. అను మతులు ఒకలా తీసు కొని నిర్మాణాలు మరోలా చేపడు తున్నారు. అను మ తులకు మించి అక్రమంగా పై అంతస్తు నిర్మాణం ధర్జాగా కొనసాగిస్తున్నారు. బీటీ ఎస్‌లోని బాలాజీ చిన్న పిల్లల ఆసుపత్రి ముందు నాలుగు అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నారు. ఆ భవన నిర్మాణం నిబం ధనలకు విరుద్ధంగా ఉందని స్థానికులు మండ పడు తున్నారు. అను మతులు ఒకలా తీసుకొని నిర్మాణం మరోలా చేపట్టి ఒక అం తస్తు అదనంగా వేస్తున్నారని స్థాని కులు తెలుపుతున్నారు. మిగతా 2లో

## రాహుల్ గాంధీని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు లేదు

– రాజీవ్ గాంధీ పంచాయత్ రాజ్ సంఘటన రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04) : గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ప్రజా పాలన సాగిస్తున్న తెలంగాణ ప్రభుత్వంపైన ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్థరహితమని, కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా స్వేచ్ఛగా ఉండటం చూసి, కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక మా నాయకుడు రాహుల్ గాంధీ గురించి సీఎం రేవంత్ రెడ్డి గురించి విపక్ష బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని రాజీవ్ గాంధీ పంచాయత్ రాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సంక్షేమ పాలన అందిస్తూ.. అభివృద్ధి చేసుకుంటూ భవిష్యతు తరాలకు ఉపయోగపడెలా సరాకొత్త ఆలోచనలతో ముందుకెళుతున్న ప్రభుత్వంపై ప్రతిరోజు విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

## మళ్లీ ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణం

- గతంలో అక్రమంగా నిర్మించిన రోడ్డును తొలగించిన అధికారులు
- మళ్లీ రెండోసారి ప్రభుత్వ భూమిలో కొనసాగుతున్న రోడ్డు పనులు




silpa Aranya


వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): వికారాబాద్ మండల పరిధిలోని సిద్దులూరు పాయగా రెవెన్యూ పరిధిలోని ఫామ్‌ల్యాండ్ నిర్మాణం కొనసాగుతుంది. ఈ ఫ్యామ్ ల్యాండ్, వెంచర్ గత నాలుగు ఏళ్ల నుండి భూమిని అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నారు. ఈ ఫామ్ ల్యాండ్ సుమారు 112 ఎకరాలు ఉండగా అందులో కొంత భాగం వెంచర్.. మరి కొంత భాగం ఫామ్ ల్యాండ్ పేరుతో అభివృద్ధి జరుపుతున్నారు. ఈ 112 ఎకరాల ఫామ్‌ల్యాండ్‌లో రోడ్లు, ప్లాట్ల విస్తీర్ణ స్థలం కేటాయించి ల్యాండ్‌ను డవలప్‌చేస్తున్నారు. ఈ నిర్మాణాలకు సరైన అనుమతులు తీసుకోకపోగా... ధర్జాగా ప్రభుత్వ భూమిలో నుండి రోడ్డును వేయడం గమనార్హం. గతంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన రోడ్డును అప్పటి ఎంఆర్ఓ, డిఎల్‌పిఓ పలువురు అధికారులు ఆక్రమానికి గురైన రోడ్డును తొలగించారు. రోడ్డునే కాకుండా వెంచర్‌లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూడా జేసీబీతో నేలమట్టం చేశారు. కాని ప్రస్తుతం నిర్మాణం మళ్లీ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అంతటితో ఆగకుండా వెంచర్‌కు వెళ్లడానికి ఏకంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రోడ్డును నిర్మిస్తున్నారు. కోట్ల విలువైన భూమిని కబ్జా చేయడంతో స్థానికులు మండిపడుతున్నారు. ఈ నిర్మాణం గత నెల రోజుల నుండి కొనసాగుతున్నప్పటికి అధికారులు అటువైపు చూడకపోవడం విడ్డూరం.

చర్యలు తీసుకుంటాం: గ్రామ సెక్రటరీ తభాసుమ్

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అక్కడ జరుగుతున్న నిర్మాణాలకు ఎలాంటి అనుమతి లేదు. ప్రభుత్వ భూమి ఆక్రమానికి గురవుతున్న విషయం తమ దృష్టికి రాలేదు. నేడు ఆ ప్రాంతాన్ని సందర్శించి నిర్మాణ ధారులను విచారిస్తాను. అక్రమంగా రోడ్డును నిర్మిస్తే పై అదికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.

సూర్య
www.suryaa.com
శనివారం
5 అక్టోబర్ 2024

# యోధుడు ఠాను నాయక్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

★తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ★మీర్‌పేట్ చందన చెరువుపై భూమి పూజ



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 04): యోధుడు ఠాను నాయక్ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం ఉద్ధృతంలో ఆయన పాత్ర ఎంతో ఉందని కార్పొరేషన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చందన చెరువు కట్టపై యోధుడు ఠాను నాయక్ విగ్రహ ప్రతిష్టాపనకు శుక్రవారం నాడు భూమి పూజ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.... ఠాను నాయక్ భూమి కోసం ముక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతంగ పోరాట ఉదృతంలో సాగుతున్న సమయంలో లంబాడీల పాత్ర కూడా చాలా విరోచితమైన అన్న పోరాటం జరుగుతున్న సమయంలో రజాకార్ల పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఉద్యమకారులలో యోధుడు ఠాను పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. దూరంగా ఉన్న లంబాడీల తండాల తల దాచుకునే వారు. ఆ ఉధృత పోరాటంలోనే రచకారులు వారిని తూట్లు తూట్లుగా కాల్చి చంపారన్నారు. అందుకు వారి విగ్రహ ప్రతిష్టాపన చందన చెరువు కట్టపై భూమి పూజా కార్యక్రమానికి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ దీప్ లాల్చోహన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్, కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్, ఐఆర్ఎస్ దశయా నాయక్, డాక్టర్ మధు, గోర్సిడి వాడి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, మీర్పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్లాల్ నాయక్, బన్సీలాల్ నాయక్, మాజీ జడ్పిటిసి కిషన్ నాయక్,ఎస్టీ కార్పొరేషన్ మీర్పేట్ అధ్యక్షులు అమ్ము నాయక్, కర్మన్ఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయ డైరెక్టర్ గిరి, మీర్పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ శంకర్ నాయక్, సేవా సంఘం బడంగ్పేట్ అధ్యక్షులు రాజేష్ నాయక్, మీర్పేట్ బంజారా సంఘం సభ్యులు గోపాల్ నాయక్, మన్యా నాయక్, కిషోర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, జగన్ నాయక్, గోపి నాయక్, పాండు నాయక్, లాలు నాయక్, ప్రముఖ డెంటిస్ట్ కపిల్ నాయక్, మీర్పేట్ బంజారా సోదరి సోదరీమణులు ఈ కార్యక్రమానికి హాజరై బంజారా జాతి చరిత్ర వారసత్వాన్ని కాపాడే బాధ్యత ప్రతి బంజారా పౌరుడు తమ ఉజాల మీద వేసుకోవాలని డాక్టర్ శంకర్ నాయక్ బంజారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

## మండపం సుందరం...అమ్మవారు అద్భుతం





జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో యంగ్ ఇండియన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. యంగ్ ఇండియన్స్ యూత్ కమిటీ సభ్యులు దుర్గామాత మండపాన్ని ఎంతో సుంద రంగా అలంకరించి, అందులో అమ్మవారిని ఎంతో అద్భుతంగా ప్రతిష్టాపన చేశారు. ఇంత అద్భుతంగా ప్రతిష్టాపన చేసిన దుర్గామాత దర్శనం కోసం కాలనీ ప్రజలే కాకుండా, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా అమ్మవారి దర్శనానికి తరలివస్తున్నారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియన్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.గత పది సంవత్సరాల నుండి దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం మండపాన్ని వివిధ రూపాలతో అలంకరించి,దుర్గామాతను ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నామన్నారు. కమిటీ సభ్యులు తొమ్మిది రోజులు నిష్టగా దీక్షపూని, అమ్మవారికి పూజలు జరుపుతామన్నారు. అమ్మవారి దీవెనలతో ఇంత ఘనంగా పూజలు నిర్వహించడం మా అదృష్టమని యంగ్ ఇండియన్స్ కమిటీ సభ్యులు తెలిపారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

### – సిపిఎం ఏరయా కన్వీనర్ కాన్గుల వెంకటయ్య



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిపిఎం ఆమనగల్లు ఏరయా కన్వీనర్ కాన్గుల వెంకటయ్య కోరారు. కేంద్ర ప్రభుత్వం జెమిలి ఎలక్షన్ పేరుతో ఫెడరల్ వ్యవస్థను రద్దు చేయాలని, సెక్యులరిజం లేకుండా మత రాజ్యాంగం తీసుకురావాలని, ఒకే దేశం ఒకే ఎన్నిక, ఒకే భాష అనే విధంగా బిజెపి భారతదేశంలో తనకు నచ్చిన రాజ్యాంగాన్ని అమలు చేయజూస్తున్నట్లు ఆరోపించారు. ఆమనగల్లులో శుక్రవారం సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాన్గుల వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ భిన్నమతాలు, కులాలకు నలయమైన భారతదేశంలో ఒకే మతదేశంగా బిజెపి ప్రభుత్వం మార్చాలని కుట్ర చేస్తున్నట్లు విమర్శించారు. కేంద్రంలో బిజెపి మైనార్టీలో ఉన్నప్పటికీ మతోన్మాద రాజకీయాలు వేగవంతం చేస్తుందని తెలిపారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ పోరాటలలో ఉద్యమాలలో ముందున్నదని వెంకటయ్య పేర్కొన్నారు. అనంతరం గత మూడేండ్లుగా సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించి నూతన కార్యదర్శిగా పిప్పల శివశంకర్ , కమిటీ సభ్యులుగా మల్లేష్, నర్సింహ్మా, హంసమ్మ, పట్నం నర్సింహ్మా, అమ్మన్న, పుట్టి యాదయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఆమనగల్లు ఏరియా సీపీఎం కమిటీ సభ్యులు గుమ్మడి కుర్మయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా ప్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే పూర్తి చేయాలి

### –ప్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే పరిశీలన –రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారి దివ్యదేవరాజన్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 4) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ ప్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామాన్ని శుక్రవారం రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారి దివ్యదేవరాజన్, జిల్లా కలెక్టర్ శశాంక, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఆర్డీవో సాయిరాం పరిశీలించారు. ఈసందర్భంగా రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారి దివ్యదేవరాజన్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్యామిలీ డిజిటల్ కార్డు సర్వేకు ఎంపికైన దేవరంపల్లి గ్రామంలో ప్రతి కుటుంబంలోని భార్యాభర్త,పిల్లల వివరాలు, ఆధార్ కార్డు నెంబర్లు తదితర వివరాలను సేకరించాలని తెలిపారు. ప్రతి కుటుంబం సమగ్ర వివరాలకు సంబంధించిన షీట్‌లో పొందుపర్చాలన్నారు.



ప్యామిలీ డిజిటల్ సర్వేలో తప్పుఒప్పులు లేకుండా సమాచారం సేకరించాలన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి కుటుంబ సభ్యుల వివరాలను పక్కగా పొందుపర్చాలన్నారు. ఇచ్చిన గడువులోగా పైలెట్ సర్వే వివరాలను పూర్తి చేయాలని సూచించారు. సర్వేలో ఎటువంటి సందేహాలున్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. గ్రామంలో మొత్తం 168కార్డులుండగా 88కార్డుల పరిశీలన పూర్తయిందని తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు.

## సీఎంకు కోటి రూపాయల చెక్కు అందజేత

**మొదటిపేజీ తరువాయి...** శుక్ర వారం షాద్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయ కులు కాశీనాథ్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి చెక్కును అందజేశారు. వరదల కారణంగా రాష్ట్రంలో ఏర్పడ్డ విపత్తుకు తమ వంతుగా సహాయం చేస్తున్నట్లు తెలిపారు. బిల్డర్స్ అసోసియేషన్ నిర్ణయానికి సీఎం రేవంత్ రెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించారు. సీఎంను కలిసిన వారిలో ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సీనయ్య, అనిరుద్ గుప్త, ఎస్ఎన్ రెడ్డి, సచ్చితానంద రెడ్డి, సుధాకర్ రావు, డివిఎన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సురేందర్, భాస్కర్ రెడ్డి, సత్యమూర్తి, తదితరులు ఉన్నారు.

## చిన్న గల్లీలో.. పెద్ద నిర్మాణం..

**మొదటిపేజీ తరువాయి...** ఇలా ఇష్టానుసారంగా నిర్మించడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలుపుతున్నారు. ఉన్నదే 30 ఫీట్ల రోడ్డు అందులో ఇలాంటి పెద్ద భవనాలు నిర్మిస్తే భవిష్యత్తులో రాకపోకలకు తీవ్ర ఆటంక కలుగుతుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తీసుకున్న అనుమతుల ప్రకారమే నిర్మిస్తే ఎలాంటి సమస్య ఉండదని పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉండగా.. ఈ అక్రమ భవన నిర్మాణ దారుడు వికారాబాద్‌లోని ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ అయ్యి ఉండడం గమనార్హం.

## ఇంద్రన్న ఆశయాలను కొనసాగిస్తాం

**మొదటిపేజీ తరువాయి...** మరుపురాని ప్రజానీత శ్రేయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి పేద ప్రజలకు అండగా నిలిచి ఎన్నో విశేషా సేవలందించిన పోరాట యోధుడు దిగంగత నేత స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ కార్పొరేషన్ రామిడి రామ్ రెడ్డి, ఎస్ అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, బీమిడి జంగారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, లిక్కీ కృష్ణారెడ్డి, జెనీగా శ్రీనివాస యాదవ్, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జిల్లెల గూడ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో డైరెక్టర్ మాదార రమేష్, అనిల్ గౌడ్, జిల్లా విజయ్, శ్యామ్, కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు సోషల్ మీడియా అధ్యక్షులు మహిళలు కార్యదర్శి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## రాహుల్ గాంధీని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు లేదు

**మొదటిపేజీ తరువాయి...** ప్రజలకు మా నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఏ ప్రభుత్వం చేయని విదంగా అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన వివరించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసుకుంటూ దేశంలో నెంబర్–1 రాష్ట్రంగా తెలంగాణను నిలిపేందుకు రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుందని సిద్దేశ్వర్ అన్నారు. భావితరాల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడంతో పాటు విపత్తుల నుంచి హైదరాబాద్‌కు రక్షణకల్పించేందుకు, పర్యావరణ పరిరక్షణ కోసం హైడ్రాను ఏర్పాటు చేస్తే... దాని లక్ష్యాన్ని వక్రీకరిస్తూ... ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేయడం విడ్డూరమని సిద్దేశ్వర్ ఎద్దువచేశారు. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆటస్థలాలు సహా ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడమే లక్ష్యంగా హైడ్రాను ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. మూసీ పరిరక్షణలో ఎవరైనా పేదవారు నష్టపోతే ప్రభుత్వం వారికి తప్పకుండా పునరావాసం కల్పిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపార ని, దాన్ని కూడా ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని సిద్దేశ్వర్ అన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాలలో నిర్లక్ష్యం వద్దు

### ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్



చౌద రిగూడ, మేజర్ న్యూస్ : (అక్టోబర్ 04) : మిషన్ భగీరథ పథకం ద్వారా ఇం టింటికి సప్లై చేస్తున్న మంచి నీటి సరఫరాలో అధి కారు లు నిర్లక్ష్యంగా వ్యవ హరిం చకూడదని ఎంపీడీవో ప్రవీణ్ కుమర్ శుక్రవారం నాడు తెలిపారు. కొందుర్గు మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం చౌదరిగూడ, కొందుర్గు మండలాలకు నీటిని సరఫరా చేస్తున్న వాటర్ మెన్లకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాగునీటి సరఫరా పైపులైన్లు లీకేజీకి గురికాకుండ ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రవీణ్‌కుమార్ సూచించారు. కార్యక్రమంలో భాగంగా మిషన్ భగీరథ డి.ఇ. జయశ్రీ మాట్లాడుతూ... గ్రామాలకు నీటి సరాఫర చేసే విషయంలో ఏటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా కాసులాబాద్‌లో నిర్మిస్తున్న పశువుల పాకను వారు పరిశిలించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీర థ టెక్నికల్ అసిస్టెంట్లు వినోద్‌కుమార్, లక్ష్మారెడ్డి, కార్యదర్శి సాయిరాం, ఉమ్మడి మండలానికి చెందిన వివిధ గ్రామాల వాటర్ మెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిని చంపిన కేసులో నలుగురికి జైలు శిక్ష

● వివరాలు వెల్లడించిన దారులు

**సీఐ భీమ్ కుమార్, కోటపల్లి ఎస్సై స్రవంతి**



శ్రీకాంత్‌ను చంపిన నలుగురు వ్యక్తులను చూపిస్తూ వివరాలు వెల్లడించిన పోలీసులు

కోటపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 04): మిస్సింగ్ అయిన ఓ వ్యక్తిని అతి కిరాతకంగా చంపిన సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై దారుర్ సర్కిల్ కార్యాలయంలో సీఐ భీమ్ కుమార్, కోటపల్లి ఎస్సై స్రవంతితో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి, వివరాలను వెల్లడించారు. కోటపల్లి మండలం అన్నా సాగర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి 25.9. 2024 నాడు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేకపోయాడు. మూడు రోజులపాటు శ్రీకాంత్ తండ్రి నర్సింలు స్నేహితుల, బంధువుల వద్ద ఫోన్లు చేసి కనుగొన్నాడు ఎంతకీ ఆచూకీ లభించక పోగా.. 28.9.2024 రోజు కోటపల్లి పోలీస్ స్టేషన్లో తన కొడుకు శ్రీకాంత్ కనబడుటలేదు అని మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చారు. దీంతో మ్యాన్ మిస్సింగ్ ఎఫ్ఐఆర్ కేసుగా నమోదు చేసి కోటపల్లి పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. శుక్రవారం ఉదయం ఎన్.బంధయ్య అను వ్యక్తి పోలీసులకు ఫోన్ చేసి శ్రీకాంత్ అనే వ్యక్తిని సౌట మల్లేశం, మొల్ల బందేల్లి, బంటు బందేల్లి, అంజప్పలు చంపినామని ఒప్పుకున్నారని ఎస్ఐ స్రవంతికి ఫోన్ చేసి చెప్పగా, వెంటనే బందయ్య ఇంటికి ఎస్సై స్రవంతి చేరుకుని... వారిని విచారించగా అందులో సవట మల్లేశం అను వ్యక్తి తమ గ్రామం అన్నాసాగర్ కు చెందిన అనితతో అక్రమ సంబంధం ఉంది. అంతకుముందు శ్రీకాంత్ అనే వ్యక్తితో అనేక అక్రమ సంబంధం ఉండడంతో మల్లేశం అను నేను అక్రమ సంబంధం పెట్టుకున్న విషయాన్ని శ్రీకాంత్ గమనించి నన్ను (మల్లేశం), అనితను చంపుతానని వార్నింగ్ ఇచ్చాడు. దీంతో అనిత నేను కలిసి శ్రీకాంత్ను అంతమొందించాలని ప్లాన్ చేసుకున్నాము. చౌట మల్లేశం అను నేను శ్రీకాంత్ను చంపేందుకు జిన్నారం గ్రామానికి చెందిన మొల్ల బందేల్లి ని సాయం కోరాను. అందుకు బందేల్లి సరే అని ఒప్పుకుని, 25 9 2024 రోజు శ్రీశాంత్ నో చంపుదామని మొల్ల బందేల్లికి చెప్పగా జిన్నారం గ్రామానికి చెందిన బంటు బందేల్లి తీసుకొని ఇటునుండి లింగంపల్లి చౌరస్తా వద్దకు వస్తాను, నువ్వు (సౌట మల్లేశం) అంజప్పలు కలిసి శ్రీకాంతును తీసుకొని లింగంపల్లి చౌరస్తా వద్దకు రావాలని బందేల్లి చెప్పాడు. లింగంపల్లి చౌరస్తా వద్ద అందరూ కలిసి బంటు బందేల్లికి సంబంధించిన జైలో కారు నంబరు (ఏపీ 29, సి 7659 ) కారులో వెళుతూ మార్గమధ్యలో శ్రీకాంత్ అనే వ్యక్తికి బాగా తాగించి జాడి మల్కాపూర్ జలపాతం రాగానే సౌటా మల్లేశం అనే వ్యక్తి జేబులో ఉన్న తాడు తీసుకొని శ్రీకాంత్ మెడకు చుట్టి గట్టిగా లాగడంతో శ్రీకాంత్ కాళ్లు చేతులు కొట్టుకొని మృతి చెందాడు. ఆ తర్వాత జలపాతంలో వేసి వచ్చామని నలుగురు ఒప్పుకున్నారు. ఈ విషయమై శ్రీకాంత్ శవాన్ని జలపాతం లో వెతకగా ఎక్కడ లభించలేదు. శ్రీకాంత్‌ను చంపినామని ఒప్పుకున్న చౌట మల్లేశం, మొల్ల బందెల్లి, బంటు బందేల్లి, అంజప్పలు ఒప్పుకోగా వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ తో తరలిస్తున్నా మని ధారుర్ సీఐ భీమ్ కుమార్, ఎస్సై స్రవంతిలు తెలిపారు.

## రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి సీఎం కప్-2024 నిర్వహించడం జరుగుతుంది

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




కలెక్టరేట్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 04)ః స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి సీఎం కప్-2024 నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శుక్రవారం క్రీడలను ప్రోత్సహించడానికి సీఎం కప్-2024 నిర్వహించే సందర్భంగా జిల్లా లో క్రీడాకారులకు మరియు యువతకు అవగాహన మరియు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుటకు కలెక్టర్ కార్యాలయం నుండి టార్చ్ రిలే ర్యాలి ప్రోగ్రాంను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఈ ర్యాలీని ప్రారంభించారని,ఈ ర్యాలీ వికారాబాద్ జిల్లాకు చేరుకున్నందున టార్చ్ రిలే ర్యాలీ కలెక్టరేట్ కార్యాలయం నుండి ప్రారంచించడం జరిగిందని తెలిపారు.ఈ ర్యాలీ జిల్లా నుండి - ఎన్టీఆర్ ఎక్స్ రోడ్ -ఆలంపల్లి-కొత్తగాడి-గేట్ వనంపల్లి ఎక్స్ రోడ్-వెల్చాల్ ,మోరంగ పల్లి-మోమిన్ పేట్-మేక వనంపల్లి నుండి జిల్లాలో విజయవంతంగా ర్యాలీ ముగించుకొని సంగారెడ్డి జిల్లాకు బయలు దేరుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమమలో డి వై ఎస్ ఓ హనుమంత రావు , స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నుండి మధుసూదన్ ,వెంకటేశ్వర్ రావు,పిడి లు, పీఈటీలు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మండల యువజన సంఘాల సమైక్య ఆధ్వర్యంలో

## దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన



పూజ కార్యక్రమంలో పాల్గొన్న యువకులు

చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః చౌడాపూర్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలో మండల యువజన సంఘాల సమైక్య ఆధ్వర్యంలో దుర్గామాత దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దుర్గామాత దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ యువజన సంఘాల యువకులు మాట్లాడుతూ... ప్రధాన హిందూ దేవత అయిన దుర్గామాత దేవి రాక్షసులను సంహరించడానికి మూల ప్రకృతి అయిన మహాలక్ష్మి దేవి రూపాలను తీసుకుంటూ మహాలక్ష్మి యొక్క వివిధ రూపాలలో దుర్గాదేవి ఒకటి అని దేవి మహాత్మ్యం ప్రకారం జగన్మాత మహాలక్ష్మి దేవి మహిషాసుర అనే రాక్షసుడిని, అతని సైన్యాన్ని సంవారించడానికి దుర్గాదేవి అవతారం ఎత్తి ప్రజలందరిపై తన ఆశీస్సులు ఉంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు బందెయ్య , గోపాల్, రాజేష్, వినయ్, మణికంఠ, గ్రామ పెద్దలు శివకుమార్,పాల నర్సింలు,రాజశేఖర్, ఉమాపతి రెడ్డి,పూజారి ప్రదీప్, శ్రావణ్, యాదయ్య, నర్సింలు,రాజు, గౌరీశంకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకోవాలి

● మండల ఎస్టీ సెల్ నాయకులు నరసింహ నాయక్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః చౌడాపూర్ మండల పరిధిలోని వాల్య నాయక్ తండ గ్రామ నివాసి అయిన అనిల్ కుమార్ శుక్రవారం రోజు పరిగిలో టి20 టీ స్టాల్ ను ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన లింగంపల్లి మాజీ ఎంపీటీసీ నరసింహ నాయక్,మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్‌ను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అందరికీ ఉద్యోగాలు రావాలంటే అనివార్యమే కావున ప్రతి యువకుడు స్వయం ఉపాధి మార్గాన్ని కూడా ఎంచుకొని తన కాళ్లపై తాను నిలబడి సంపాదిస్తూ జీవనోపాధిని కల్పించుకోవాలని సూచించారు.

# క్రైమ్ రేటును తగ్గించేందుకు కృషి అవసరం

● దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి ● సాయంత్రం వేళల్లో రోడ్డుపై పెట్రోలింగ్ లు నిర్వహించాలి ● జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ● కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ నారాయణరెడ్డి ● పలు రికార్డుల పరిశీలన




రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పి నారాయణ రెడ్డి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ఃఇటీవలే ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. మండలం లో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అన్వేష్ రెడ్డి, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్ సిబ్బందితో సమావేశమైన ఎస్పీ నారాయణరెడ్డి.

## ఘనంగా మైపూస్ జన్మదిన వేడుకలు



పెద్దేముల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 04)ఃపెద్దేమల్ మండల పరిధిలోని మంబాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటి అద్యేక్షుడు మైపూస్ జన్మదిన వేడుకలను కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్. నారాయణ్ రెడ్డి,సీనియర్ నాయకులు పి.మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మైపూస్ చేత కేక్ కట్ చేయించి, శాలువాలు పూల మాలలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు జి రాధాకృష్ణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వై శ్రీనివాస్, మొహిద్ ,ఆనందం,శ్రీనివాస్,బాలప్ప, దస్తప్ప,కిరణ్, యాదప్ప ,రత్నం,ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

● మాజీ డిఎల్‌డిఏ చైర్మన్ గాజిపూర్ నారాయణ్ రెడ్డి

● సిపీఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన గాజిపూర్ నారాయణ్ రెడ్డి



పెద్దేముల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 04)ఃపెద్దేముల్ మండల పరిధిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం చెట్టెపు ప్రకాష్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ డిఎల్‌డిఏ చైర్మన్ గాజిపూర్ నారాయణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి కుమారుడు రాఘవేందర్ రెడ్డితో కలిసి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....క్రీడలు శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని, టోర్నమెంట్‌లో పాల్గొనే వారు స్నేహాభావంతో ఉండి, ఆట పరంగా పోటీ పడాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జితేందర్ రెడ్డి,పెండ్యాల ప్రవీణ్ కుమార్, డివై నర్సిములు, ఇందూర్ ప్రకాష్, కిషన్ రావు, విఠల్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దయతో అందరు చల్లగా ఉండాలి : ఎంపి. విశ్వేశ్వర్‌రెడ్డి







మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 04)ః అమ్మవారి దయతో అందరు చల్లగా ఉండాలని ఎంపి. కోండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని వెంకటేశ్వర కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన గాయత్రి దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలకు చేవెళ్ల ఎంపి. కొండా విశ్వేశ్వరరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ ఉపేంద్రనాథ్‌రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు సి.బీరప్ప, మాజీ ఎంపిటీసి రాఘవరెడ్డి, కౌన్సిలర్ వందన, కో అప్షన్ మెంబర్స్ లక్ష్మీ, నాయకులు సిహెచ్ ఇందిరా, అనితాదేవి, శంకర్‌సింగ్, నరసయ్యాచారి, శ్రీనివాస్‌రెడ్డి, బి. రవికాంత్‌రెడ్డి, డి.రాజేశ్, కె. శివరాంరెడ్డి, రంగబాబు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# నెస్ట్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04) : బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను వ్యక్తీకరిస్తాయని గండిపేట్ మండలం నార్సింగి మున్సిపాలిటీలోని నార్సింగి గ్రామంలో నెస్ట్ స్కూల్ యజమాని మనోజ్ కుమార్, ప్రధాన ఉపాధ్యాయురాలు విజయలక్ష్మిలు అన్నారు. శుక్రవారం బతుకమ్మ సంబరాలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చారు. ఆట పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాలుగా తమ విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలను వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింస్తాయి : ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు04) ః యువతలో క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం మెరుగుపడి పట్టుదలతో ముందుకు సాగుతారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు మంచి భవిష్యత్తు కోసం లక్ష్యాన్ని నిర్ధారించుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను వెలుగులోకి తేవడానికి ఇలాంటి ఆటల పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని ఈ రోజు గెలిచిన వారు రేపు ఓడిపోతారని అలాఅని ఓడిన వారు గెలవకుండా ఉండరని అన్నారు. ప్రతి ఒక్కరు క్రీడలను ఒక ఆటగా మాత్రమే చూడాలని తెలిపారు. మానవ సంబంధాలను మెరుగుపర్చడానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. షాద్‌నగర్ పట్టణానికి చెందిన యువనేత నందారం అశోక్ యాదవ్ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూనే యువతకు



అవసరమయ్యే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. యువత ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నేతలు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ బచ్చలి నర్సింహులు, నాయకులు మహ్మద్ అజాజ్ (అడ్డు), సుధీర్, మహేష్ మాల, శివ, మున్నా, కబీర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సహాయకులకు కొనసాగుతున్న శిక్షణా కార్యక్రమం

★కార్యక్రమానికి హాజరై పర్యవేక్షించిన మిషన్‌భగీరథ డి.ఇ.ఇలు మోహన్‌రెడ్డి, రామకృష్ణలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): మాడ్గుల మండలంలోని 33 గ్రామపంచాయతిల పరిధిలో పనిచేస్తున్న మిషన్‌భగీరథ పథకం మంచినీటి సహాయకులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం శుక్రవారం రెండోరోజుకు చేరింది. మండల పరషత్ సమావేశభవనంలో మిషన్ భగీరథ ఏ.ఇ.ఇ గాలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి మిషన్‌భగీరథ డి.ఇ.ఇలు మోహన్‌రెడ్డి, రామకృష్ణ, మండల పంచాయతి అధికారి వేజన్నలు హాజరై శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈసందర్భంగా విజయరావు ఆధ్వర్యంలో హ్యాండ్ పంప్ మరమ్మత్తులు, నీటి లీకేజీలను అరికట్టే విధానం తదితరాలను మంచినీటి సహాయకులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా భగీరథ ఏఇఇ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 6వరకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడోరోజు శిక్షణలో తాగునీటి మోటార్ల మరమ్మత్తులు, నీటి సరఫరాలో ఇతర ప్రధాన అంశాలను వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామపంచాయతిలకు చెందిన 40మంది మల్టీపర్పస్ వర్కర్లు, వాటర్‌మెన్‌లు పాల్గొన్నారు.

# కోలాహలంగా మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి జన్మదిన వేడుకలు

★జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 4): కందుకూరు మండల మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క జంగారెడ్డి జన్మదిన వేడుకలు వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు,సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్యలో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం ఉదయం నుండే జంగారెడ్డి నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి మండలంలోని నాయకులు, యువకులు భారీగా తరలివచ్చి పుష్పగుచ్చాలు, గజమాల, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, జడ్పీటీసీ జంగారెడ్డిని శాలువాతో సన్మినించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి,చిగురింత నర్సింహరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కెఎల్‌ఆర్ మాట్లాడుతూ... రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదగాలని నిండునూరేళ్ళు జీవించాలని ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ నాయక్, రాణప్రతాప్‌రెడ్డి, సోలిపేట అమరేందర్‌రెడ్డి, మహేష్ గౌడ్, కప్పాటి పాండురంగారెడ్డి,బొక్క భూపాల్‌రెడ్డి, ఎండి అఫ్జల్ బేగ్, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సరికొండ పాండు,ఏ.సత్యనారాయణ, ఆనేగౌని పాండుగౌడ్, దంతోజు నర్సింహ చారీ, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, సురసాని వీరారెడ్డి, మహేందర్‌రెడ్డి, లచ్చా నాయక్,గౌరిగె రాజు, ఎస్.గోపాల్‌రెడ్డి,ఎస్. జైపాల్‌రెడ్డి, సౌడపు వెంకటేష్ గౌడ్,ఎం.సాయిలు, ప్రశాంత్‌కుమార్, వినోద్ చారీ, మూల హన్మంత్‌రెడ్డి, సీహెచ్.సాయిలు, జగదీష్, హర్షవర్ధన్‌రెడ్డి, రహీమ్, కత్తుల వెంకటేష్, వేణు, వి.శ్రీనునాయక్,సంజీవరెడ్డి, గణేష్ నాయక్, గణేష్, గాదె కుమార్, ప్రభు,నయిమ్, దేవేందర్, మహేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అర్హులందరకి సంక్షేమ పథకాలు

**– గూడూరు తాజా మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్త**



కొత్తూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు దక్కుతాయని, పేదలెవరు కూడ ఆందోళన చెందాల్సిన పనిలేదని కొత్తూర్ మండలం గూడూరు తాజా మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్త అన్నారు. ఎఫ్‌టిఎల్ పరిధిలో గత ప్రభుత్వ హాయంలో అక్రమార్కుల మోసాలకు గురై ప్రస్తుతం అక్రమ కట్టడాల కూల్చివేతలో ఇండ్లు కోల్పోతున్న పేదలను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్‌బెడ్ రూం ఇండ్లను కేటాయిస్తున్నదని పేర్కొన్నారు. ఈ మేరకు దయానంద్ గుప్త శుక్రవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ చెరువు కుంటలను సంరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలతో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇండ్ల రూపంలో ప్రతి ఒక్కరికి ఇల్లు లభిస్తుందని తెలిపారు. పేదల కష్టాలు, కన్నీళ్ళు తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ప్రజాక్షేత్రంలోనే ఎక్కువ రోజులు గడిపినవారని పేర్కొన్నారు. మూసి పరివాహక వాడల్లో ఇండ్లు కోల్పోతున్న వారికి ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లలో ఇండ్లు కూల్చివేతలకు గురైన పేదలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవడానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.చెరువు కుంటలను ఆక్రమించి నిర్మించుకున్న ఫామ్‌హౌజ్‌లను కాపాడుకునేందుకే కొందరు బిఆర్ఎస్ నేతలు పేదల పట్ల మొసలి కన్నీరుతో పేదలను రెచ్చకొడుతూ కుఠిల రాజకీయం చేస్తున్నట్లు విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు సాగించినా అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని దయానంద్ గుప్త ధీమా వ్యక్తం చేశారు.

# బాలత్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 04): శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా రెండవ రోజు శ్రీ బాలత్రిపురసుందరి దేవిగా అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహేశ్వరం శ్రీ శివగంగా రాజరాజేశ్వరి దేవి ఆలయలంలో శుక్రవారం ఉదయం సుప్రబాత సేవ, ఫలరసాభిషేకం సహస్రనామార్చన, హోమం, మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. పూజ కార్యక్రమంలో ఒగ్గు శంకర్, లావణ్య దంపతులు, అన్నదాతలు తెలిజర్ లక్ష్మయ్య మంగమ్మ కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

★మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంఓమన్ ఆసుపత్రి హెల్త్ క్యాంపును నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



# కుటుంబ సభ్యుల వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి

**ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పరిశీలించిన తాండూర్ సబ్ కలెక్టర్**

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 4): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు ఇంద్రానగర్‌లో కొనసాగుతున్న సర్వేను శుక్రవారం కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్‌తో కలిసి ఆయన పరిశీలించారు. సర్వేలో కుటుంబంలోని మహిళ పేరు, భర్త, పిల్లల వివరాలు, ఆధార్‌కార్డు నెంబర్లు, వయస్సు తదితర వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ కుటుంబం సమగ్ర వివరాలకు సంబంధించిన షీట్ ప్రత్యేకంగా ఉండాలని సూచించారు. డిజిటల్ సర్వే అనంతరం ప్రభుత్వ ఆదేశాలు రాగానే ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


డిజిటల్ కార్డు సర్వేను పరిశీలిస్తున్న తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

# దొంగలున్నారు తస్మాత్ జాగ్రత్త

- **దసరాకు సొంతూళ్లకు వెళ్లేవారికి పోలీసుల సూచనలు ఇవే...!**
- **కరణ్‌కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి**




తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 04): దసరా ఉత్సవాలు ప్రారంభమవ్వనున్న నేపథ్యంలో చాలా మంది తమ ఫ్యామిలీలతో పాటు నగరం నుంచి స్వగ్రామాలకు ప్రయాణ మవుతుంటారు. దీనినే ఆసరాగా తీసుకుని కొంతమంది గజదొంగలు రెచ్చిపోతుంటారు. తాళం వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని దోపిడీల పర్వం సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే తాండూరు నియోజకవర్గం కరన్ కోట్ పోలీసులు చోరీల నివారణకు కొన్ని జాగ్రత్తలు సూచనలు చేస్తున్నారు. దసరా పండుగ సెలవులు మొదలవుతున్నాయి. ఈ క్రమంలోనే ఇంటిల్లిపాదీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐసిఎల్, పెన్నా, సీసీఐ, కంపెనీలతోపాటు గ్రామాలలో ఉన్న( వలసదారులు వ్యాపారులు)నుంచి సొంత ఊళ్లకు ప్రయాణమవుతుంటారు. గజ దొంగలు మాత్రం ఇలాంటి సమయం కోసమే కాచుకుని కూర్చుంటారు. తాళం వేసిన ఇళ్లు కనిపిస్తే చాలు గుల్ల చేస్తారు. ఏటా దసరా, సంక్రాంతి పండుగల సమయాల్లోనే చోరీలు అధికంగా నమోదవుతుంటాయి. ఈ నేపథ్యంలోనే కరన్ కోట్ పోలీసులు చోరీల నివారణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి సూచిస్తున్నారు. ఖచ్చితంగా పాటిస్తే చోరీలు తగ్గుతాయని పేర్కొంటున్నారు. ఆ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం.

పట్టణం నుంచి మీ స్వగ్రామానికి వెళ్లేటప్పుడు విలువైన బంగారు, వెండి వస్తువులు, నగదు ఇంట్లో ఉంచవద్దు. వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరచడమే ఉత్తమం. ఇంట్లో అయితే రహస్య ప్రదేశంలో దాచుకోవాలి.మీ ఇంటికి సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ లేదా సెంట్రల్ లాక్ సిస్టమ్‌ను అమర్చుకోవాలి. ఇంట్లో లేనప్పుడు పాలప్యాకెట్లు, పత్రికలు తలుపు ముందు జమవ్వకుండా చూడాలి. ఇంటి బయట, లోపల కొన్ని లైట్లు ఆన్‌లో ఉంచుకోవాలి.వాహనాలను కచ్చితంగా ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి. ద్విచక్ర వాహనాల(బైక్, సైకిళ్లు) చక్రాలకు ప్రత్యేక లాక్ వేయాలి.బీరువా, లాకర్ తాళాలను రహస్య ప్రదేశంలో మాత్రమే దాచాలి. ఇంట్లోని సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు సెల్‌ఫోన్ ద్వారా గమనిస్తూ ఉండాలి.ఊరు, విహార యాత్రలకు వెళ్లే విషయం సామాజిక మాధ్యమాల్లో(ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్) పంచుకోవద్దు.కాలనీ సంఘాలు, అపార్టుమెంట్లలో ఉన్నవారైతే కచ్చితంగా సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవాలి.కాలనీల్లో స్వచ్ఛంద కమిటీలు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం. ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై సమాచారమివ్వాలి. చోరీలకు ముందు దొంగలు కచ్చితంగా రెక్కీ నిర్వహిస్తుంటారు. పగటిపూట వేర్వేరు కారణాలతో వచ్చి గ్రామాలలో కంపెనీ కాలనీలలో రెక్కీ చేసి రాత్రి దొంగిలిస్తుంటారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేసి వెంటనే సమాచారమివ్వాలి.కాలనీల్లో దొంగతనాలు అరికట్టేందుకు డయల్ 100 లేదా స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్ఐ 87126 70052 నెంబరుకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి


పంట పొలాలను పరిశీలిస్తున్న దృశ్యం.

చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆన్లైన్లో నమోదు చేసిన పంటలను శుక్రవారం కొత్తపల్లి గ్రామంలో సర్వే నెంబర్ ఆధారంగా పంటలను పరిశీలించారు. వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ... వివిధ క్లస్టర్ల ఏఈఓ లకు,గ్రామ ప్రజలకు ఆయిల్ పామ్ తోటల సాగు మీద, పత్తి , కంది, ఆయా పంటలను పరిశీలించి తగిన మోతాదులో తగిన విధంగా రసాయన ఎరువులు, మందులు వాడుకోవాలి అని అవగాహన కల్పించడం జరిగింది.పత్తిలో తెగుళ్లను నివారించుటకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 2గ్రా.కార్బన్ డిజమ్, మ్యాన్కోజెట్ మందును లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు.రైతులు వరి పంట లో కుడా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ క్లస్టర్ ఏఈఓ విశ్వనాథ్, మరికల్ క్లస్టర్ ఏఈఓ భావన, రైతులు కొండయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పౌష్టికాహారంపై అవగాహన సదస్సు

- **హెల్త్ సెంటర్ సూపర్వైజర్ విజయ**




చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆరోగ్యం, పారిశుద్ధ్యం మరియు పౌష్టికాహారం పై కమిటీ మీటింగ్ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ విజయ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని,పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుద్ధత పాటించాలని, వర్షాకాలంలో వచ్చే జబ్బుల పై అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు దోమల ద్వారా వచ్చే వ్యాధుల పై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని, ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు 108,102 అంబులెన్స్ సేవల గురించి తెలియజేయడం జరిగింది. గ్రామ యువ నాయకుడు రఘు మాట్లాడుతూ ఈగలపై ఒక ఆక్టివిటీ రూపంలో ఈగల నుంచి వచ్చే వ్యాధులను మరియు ఇంట్లో ఉండే తినుబండారాల పైన ఈగలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మనకు వ్యాధులు మనం తీసుకునే ఆహారం, గాలి తాగే నీరు శుభ్రంగా లేకపోవడం వల్లనే వస్తాయని వీటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు పుష్పలత, రాములమ్మ, ఆశ వర్కర్లు నర్సింగమ్మ,కమలమ్మ, అంగన్వాడి సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు,యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కార దిశగా పని చేస్తా..

- **బోడుప్పల్ నగర మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్**


రోడ్డును మరమత్తులు చేయిస్తున్న దృశ్యం.

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః ప్రజాసమస్యల పరిష్కార దిశగా పని చేస్తానని బోడుప్పల్ నగర మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని చెంగిచెర్ల శ్రీ మాత అరవింద కాలనీలో రోడ్డు గుంతలు ఏర్పడడంతో స్థానిక కాలనీ వాసులు కార్పొరేటర్,మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కాలనీ వాసులు తెలిపారు. వెంటనే స్పందించిన వారు కాలనీలో గుంతలు పడిన చోట మరమ్మత్తుల పనులను చెపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యువ నాయకులు కొత్త సాయి గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః శ్రీ జోగుళాంబా బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించే దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు హాజరు కావల్సిందిగా పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ కి 21వ డివిజన్ కార్పొరేటర్ పిట్టల మల్లేష్ ఆహ్వాన పత్రికను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అంగరంగ వైభావంగా జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలకు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి సతీష్ గౌడ్,జోగుళాంబా ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

- **పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్**



మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా మారి ఆపద సమయంలో ఆదుకొని అండగా నిలుస్తుందని పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ అన్నారు. ఈ మేరకు 05 వ డివిజన్ లో చెక్కుల పంపిణి కార్యక్రమంలో భాగంగా స్థానిక కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ అనా రోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని, పేద మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో ఆత్మబంధువుగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,బొడిగే స్వాతి కృష్ణ గౌడ్,కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డిసీనియర్ నాయకులు యాసారం మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**– మాడ్గుల మండల తాజా మాజీ కో–ఆప్షన్ సభ్యులు జోజిరెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వెనుకబడ్డ ప్రాంతమైన మాడ్గుల మండలంలో అతివృష్టి, అనావృష్టిలతో ప్రతియేటా రైతులు పంటలు నష్టపోయి ఇబ్బందులు పడుతున్నట్లు మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లికి చెందిన తాజా మాజీ మండల కో–ఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో కొత్తబ్రాహ్మణపల్లి శివారులో రైతులు వేల రూపాయల పెట్టుబడులతో సాగుచేసిన మిర్చి, పత్తిపంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయినట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం కురిసన వర్షాలతో రైతుల ఇబ్బందులను ఆయన వెల్లడిస్తూ కొత్తబ్రాహ్మణపల్లితో పాటు సమీప గ్రామాల శివారులో భారీవర్షం



కురువడంతో తీయడానికి సిద్ధంగా ఉన్న వందల ఎకరాల్లోని పత్తిపంట దెబ్బతినగా వర్షాలతో మిర్చిపంట పూత, పిందెలు రాలి అన్నదాతల కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నట్లు జోజిరెడ్డి వివరించారు. భారీ వర్షాలతో పంటలు దెబ్బతిని నష్ట పోయిన పత్త, మిర్చి పంటలు సాగుచేసిన రైతాంగాన్ని ఆదుకునేలా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేకచొరవచూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రపర్యటన చేసి వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలను ప్రభుత్వానికి నివేదించాలని జోజిరెడ్డి కోరారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి మించిన సంపద లేదు : కెఎల్‌ఆర్

- ప్రతీఒక్కరూ రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేయించాలి
- కార్పొరేట్ ఆస్పత్రులు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయటం సంతోషం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోంబరు 04): ప్రతీఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించినప్పుడే కుటుంబం, సమాజం బాగుంటుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వరాలయంలో ఓనస్ ప్రైవేటు ఆసుపత్రి ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో కేఎల్‌ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెఎల్‌ఆర్ మాట్లాడుతూ...50 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంపూర్ణ ఆరోగ్యానికి మించిన సంపద లేదని సూచించారు. మహేశ్వరం పట్టణంలో ఏర్పాటు కానున్న మెడికల్ కళాశాలకు అన్ని వసతులు పూర్తి అయ్యే వరకు సమీపంలోని ఆసుపత్రులతో టైయ్యాప్ అవుతామని.. రోగులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, దేవాలయ ఛైర్మన్ అల్లె కుమార్, రఘుపతి, రాజు నాయక్, మురళీధర్ రెడ్డి, రవీందర్, బాలరాజు, వెంకటరెడ్డి, సంగారెడ్డి, రవి నాయక్, సేవియా నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చెరువుకు పూజలు చేసిన ముదిరాజ్ సంఘం నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): భారీ వర్షాలు కురిసి చెరువు నిండడంతో రైతులు, మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కందుకూరు మండలం కొత్తగూడ సున్నం చెరువు నిడడంతో శుక్రవారం మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు తాళ్ల నర్సింహ ఆధ్వర్యంలో గంగ పూజలు చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల శేఖర్ ముదిరాజ్, డైరెక్టర్లు తాళ్ల బాలేష్ ముదిరాజ్, శేఖర్, శ్రీశైలం, నర్సింహ,కృష్ణ, మల్లేష్, పాల్గొన్నారు.

## నేడు ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో వాహనాల వేలం

**– ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్**




మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మాడ్గుల, ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడ్డ వాహనాలకు శనివారం వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తుందని ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ఆసక్తిగలిగినవారు నిర్ణీత ధరావతు చెల్లించి పాల్గొనాలని ఆయన కోరారు. ఈ మేరకు వాహనాల వేలంపాట కార్యక్రమ వివరాలను శుక్రవారం సి.ఐ బద్యానాథ్ చౌహాన్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు.

## నెల రోజుల్లో రోడ్డు పనులు మొదలుపెట్టాలి

**–రోడ్డు పనుల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం –బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి.కార్తీక్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 4) ః హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి పనులను నెల రోజుల్లో మొదలు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి.కార్తీక్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి అధ్వాన్నంగా మారిందని, ఎన్‌జీటీపీ పేరుతో రహదారి పనులను కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలోనే టెండర్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఎన్‌జీటీపీ నుంచి అనుమతి వచ్చి ఏడాదిన్నర అవుతున్న పనులు చేపట్టకపోవడం ఏమిటని మండిపడ్డారు. రెండేళ్లలో ఎంతోమంది ఈ రహదారిపై ప్రాణాలు వీడిచారని ఆవేధన వ్యక్తం చేశారు. రోడ్డు పనుల నిర్లక్ష్యంతో గత ప్రభుత్వం పాత్ర కూడా ఉందన్నారు. అభివృద్ధి కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే కాలె యాదయ్య రోడ్డు పనుల విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నియోజకవర్గానికి వెళ్లే ప్రధాన రహదారి పనులను చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎం తన నియోజకవర్గానికి ఎలాగో వెళ్లారు కానీ రోడ్డు పనులైన త్వరగా ప్రారంభించి పూర్తి చేయించాలని డిమాండ్‌చేశారు. ఈనెల చివరి వరకు సమయం తీసుకుని వచ్చే నెలల్లో పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్–బీజాపూర్ రహదారిపై ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు జరిగితే ప్రభుత్వ హత్యగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డిలు హైదరాబాద్–బీజాపూర్ రహదారిపై శ్రద్ధ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల అంజనేయులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# ఫలించిన పోరాటం

**– గత మూడు సంవత్సరాలుగా అలుపురుగని పోరాటం**
**– చివరకు అనుకున్నది సాధించిన కౌన్సిలర్ ఉషారాణి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04) : ఆమె పోరాటం ఫలించింది.. గత మూడు సంవత్సరాలుగా అలుపెరగకుండా ప్రతి అధికారి చుట్టూ తిరిగి చివరకు సాధించిన నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ కే.ఉషారాణి.. నార్సింగి మున్సిపల్ కార్యాలయం పాత భవనంలో నుంచి బ్యాలెట్ బాక్స్‌లను తొలగించడానికి ఆర్డీవో, ఎమ్మార్వో, ఎలక్షన్ కమిషన్, స్థానిక మున్సిపల్ కమిషనర్ల చుట్టూ ప్రతినిత్యం తిరుగుతూ తమ వార్డు పరిధిలోని నార్సింగి మున్సిపల్ కార్యాలయం పాత భవనంలో ఉన్న బ్యాలెట్ బాక్స్‌ను తరలించి, ఆ భవనాన్ని స్థానిక మహిళలకు, మహిళా భవనంగా కేటాయించాలని అలుపెరగకుండా అధికారుల చుట్టూ తిరిగి ఎట్టకేలకు కౌన్సిలర్ ఉషారాణి సాధించారు. శుక్రవారం శంషాబాద్ కమిషనర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్, మణికొండ కమిషనర్, నార్సింగి మున్సిపల్ కమిషనర్ సమక్షంలో బ్యాలెట్ బాక్సులను తరలించారు. దీంతో కౌన్సిలర్ ఉషారాణి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2019 స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో వినియోగించిన బ్యాలెట్ బాక్స్‌లను ఎన్నికల అనంతరం నార్సింగి పాత మున్సిపల్ కార్యాలయంలో భద్రపరిచారు. నార్సింగి గ్రామంలో మహిళలకంటూ ప్రత్యేక భవనం లేదని, పాత మున్సిపల్ కార్యాలయంలో భద్రపరిచిన బ్యాలెట్ బాక్సులను మరొక చోట తరలించి ఆ భవనాన్ని స్థానిక మహిళలకు మహిళా భవనంగా కేటాయించాలని, గత మూడు సంవత్సరాలుగా అలుపెరగకుండా అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగానని అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చొరవతో నేటికీ ఆ కల నెరవేరిందని ఆమె తెలిపారు. దీంతో తమ ప్రాంతం నుంచి బ్యాలెట్ బాక్సులను శనివారం అధికారుల సమక్షంలో తరలించారని అన్నారు. దీనికి సహకరించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర, మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, రంగారెడ్డి జిల్లా డీపీఓ సురేంద్రమోహన్, ఎంపీఓ గిరిరాజు, (శంకర్‌పల్లి) వివిధ పార్టీలకు చెందిన నాయకులు నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, ఛైర్మెన్ నాగపూర్ణ శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ ఉషారాణి, ఏఈ శ్రీనివాస్, మేనేజర్ యోగేష్, కిష్టయ్య, అఖిల్, మణిహారిక, మధు, శానిటేషన్ శాఖ లచ్చిరాం, నార్సింగి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ సమస్యలపై వినతి పత్రం..



మణికొండ, మేజర్ న్యూస్(అక్టొబర్ 04)ః మణికొండ మున్సిపల్‌లోని ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా మణికొండ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యలపై అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని డాలర్ హిల్స్ కాలనీ, ఖిద్రా కాలనీ వద్ద బూస్టర్ నిర్మించడం, ఆ బూస్టర్‌కి ట్రాన్స్‌పార్మర్ లేదని కొద్దికాలంగా అది వినియోగంలో లేదని సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం 18వ వార్డు డివిజన్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళపాళ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహక అధ్యక్షులు కుంభగళ్ల ధన్‌రాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, మహమ్మద్ కలీం, షేక్ ఆరిఫ్, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, జైరాం, టైగర్ రేఖ, అశ్వక్ అలీ, ఈదులకంటి మహేష్, కృపాకర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని మౌలిక వసతులను వినియోగించుకోవాలి

● మూడు చింతలపల్లి పిహెచ్సీని తనిఖీ చేసిన కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రభుత్వం కల్పించిన మౌలిక వసతులను పూర్తిస్థాయిలో సిబ్బంది వినియోగించుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతంపోట్రూ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలోని మూడు చింతలపల్లి లోని కామిడి వీరారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం, ఇన్ఫ్రా స్ట్రక్చర్ సౌకర్యాలు బాగున్నాయని, వీటిని వంద వినియోగించాలని తెలిపారు. ఎంతమంది అవుట్ పేషెంట్లు వస్తారని కలెక్టర్ మెడికల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఓపి పేషెంట్ల సంఖ్యను పెంచేలా ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.



యూపీహెచ్సీలో ఎంతమంది సిబ్బంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో అందించే వైద్య సేవల రికార్డుల రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యునైజేషన్ వాటి నమోదు రిజిస్టర్ లలో తనిఖీ చేశారు. రిజిస్టర్లలో ఎప్పటి రికార్డులు అప్పుడే నమోదు చేయాలని, ఖాళీలు ఉండకూడదని సూచించారు. జ్వరాలు ఎక్కువగా విస్తరిస్తున్న సందర్భంగా జ్వరంతో వచ్చే పేషెంట్లకు తప్పనిసరిగా రక్త నమూనా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

# స్వయం కృషితో యువత ముందుకు సాగాలి

● పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి




టీ పాయింట్‌ను ప్రారంభించిన దృశ్యం.

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః పరిగెడుతున్న ప్రపంచంతో పోటీ పడాలంటే నేటి యువత స్వయం కృషితో ముందుకు సాగాలని పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అన్నారు. ఈ మేరకు శుక్రవారం సాయిప్రియా నగర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సమృద్ధి అమృతాలయ టీ పాయింట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోజు పెద్ద వ్యాపార దిగ్గజాలు కూడా ఒక్కప్పుడు చిరు వ్యాపార వేత్తలని గుర్తు చేశారు. వంద మెట్లు ఎక్కాలంటే మొదటి మెట్టు నుండే ఎక్కడం ప్రారంభించాలని అన్నారు. యువత ఉద్యోగాలతో పాటుగా వ్యాపారంలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం సభ్యులు పవన్,సాల్మన్, సాగర్,హర్ష, సురేష్, అరుణ్, డ్యానీ, తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర సంచలనంగా మారిన తాండూరు ప్రాంతం పోలీసు అధికారుల బదిలీల వేటు

● కొందరి బడా నేతల ఒత్తిడ్లతో తప్పటడుగులు వేసిన కొంద రు అధికారులు ● తాండూరు డివిజన్‌లో ఫస్ట్ టైమ్ నలుగు రు అధికారులపై బదిలీ వేటు ● ఎక్కడ చూసినా ఇదే చర్చ

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః వికారాబాద్ జిల్లా తాండూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఒకేసారి నలుగురు పోలీసు అధికారులపై బదిలీ వేటు పడడంతో ఎక్కడ చూసినా ఇదే చర్చ రకరకాలుగా సాగుతుంది. రెండు రోజుల క్రితం ఇద్దరు సిఐ లు,ఇద్దరు ఎస్.ఐ లపై వేటు వేస్తూ హైద్రాబాద్ ముల్టి జోన్-2 ఐజి వి.సత్యనారాయణ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. బదిలీ వేటుకు గురైన ఈ నలుగురు అధికారులు ఈ ప్రాంతానికి వచ్చి కొన్ని నెలలు మాత్రమే అవుతుంది.




అంతలోనే రకరకాల ఆరోపణలు ఎదురుకొని వేటుకు గురి కావడం తో తీవ్ర సంచలనంగా మారింది. కొందరు అక్రమ ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్నారని, మరికొందరు అక్రమ ఇసుక రవాణా ను కట్టడిలో విఫలం చెందారని ఐజి ఈ చర్యలకు పూనుకున్నారు మరికొందరిపై అంతర్గతంగా వివిధ ఫిర్యాదులు కూడా వెళ్లినట్లు తెలుస్తుంది. కొందరు సివిల్ కేసుల్లో జోక్యం చేసుకోవడం, కొన్ని కేసులను నిర్లక్ష్యం వహించడంతో వేటుకు గురైనట్లు ప్రచారం సాగుతోంది. ఇందులో తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్, తాండూరు రూరల్ సిఐ అశోక్ గౌడ్ తోపాటు పెద్దేముల్ ఎస్.ఐ గిరి,యాలాల ఎస్.ఐ శంకర్‌పై బదిలీ వేటు వేశారు,ఇద్దరు సిఐ లను ఐజి ఆఫీసుకు అటచూడ్ చేయగా ఇద్దరు ఎస్.ఐ లను ఎస్పీ ఆఫీసుకు అటాచుడ్ చేశారు. తాండూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఒకేసారి నలుగురు అధికారులపై బదిలీ వేటుతో పోలీసు శాఖలో కూడా కలకలం రేపుతోంది. గత కొన్ని నెలల క్రితం జరిగిన శాసనసభా ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఇక్కడ పనిచేస్తున్న పలువురు అధికారులను ఆగమేఘాల మీద బదిలీ చేయించి కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇప్పుడు బదిలీ వేటుకు గురైన వారిని ఏరికోరి తెచ్చుకున్నారు. అప్పటి నుంచి కొందరు అధికారులు ఎమ్మెల్యే తోపాటు వారి కుటుంబ సభ్యుల మౌలిక ఆదేశాల మేరకు వారు చెప్పినట్టు నడుచుకున్నార ని,అక్కడక్కడ కొన్ని తప్పులు చేయడం తో ఇప్పుడు వారి మెడకు చుట్టుకొని బదిలీ వేటుకు గురయ్యారని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికార పార్టీకి చెందిన కొందరు నేతల ఒత్తిడ్లతో చిన్నచిన్న పొరపాట్లు జరుగుతున్నాయని, చివరకు బాధితులుగా పోలీసులు బలికవలసి వస్తున్నదని ఈ టైమ్ లో ఒత్తిడ్లు చేసిన నేతలు ఎక్కడా కనిపించారని కొందరు పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనప్పటికిని పోలీసు అధికారుల బదిలీ వేటుతో ఎక్కడ చూసినా రకరకాల చర్చ సాగుతోంది. ఇప్పుడు కొందరు అధికారులు నేతల ఒత్తిడ్లకు లొంగి తప్పుచేయడానికి సిద్ధంగా లేనట్లు కనిపిస్తుంది. మునుముందు పరిస్థితి ఎలా ఉంటుందో అని పలువురు చర్చించుకుంటున్నారు.

# అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

● కుల్కచర్ల మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః నిబంధనలకు విరుద్ధంగా గ్రామ పంచాయితీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని కుల్కచర్ల మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ అనుమతులు, లే అవుట్లు లేకుండా చేపట్టిన నూతన నిర్మాణాలు, ప్రస్తుతం చేపట్టిన అక్రమ ఇంటి నిర్మాణ దారులకు నోటీసులు అందించామని వెల్లడించారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. పంచాయితీ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలకు పాల్పడితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన చౌరస్తాలో ఉన్న హోటల్స్, స్వీట్ హౌస్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. శుభ్రత పాటించాలని, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ వెంకటయ్య, బిల్ కలెక్టరు గుడాల రమేష్, పోలీసు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు అందించే దిశగా అధికారులు పనిచేయాలి

● సెర్ప్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్
● కొంపల్లిలో డిజిటల్ ఇంటింటి సర్వే పరిశీలన



డిజిటల్ కార్డు సర్వేను పరిశీలిస్తున్న జిల్లా ప్రత్యేక అధికారి దివ్య.

వికారాబాద్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 04):ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు అందించే దిశగా అధికారులు పనిచేయాలని సెర్ప్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ తెలిపారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లిలో డిజిటల్ కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి సెర్ప్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు అందజేయనున్న నేపథ్యంలో మున్సిపల్ వార్డుల్లోకి, గ్రామాల్లోకి వచ్చే అధికారులకు తమ కుటుంబాల సమాచారాన్ని అందజేయాలన్నారు. సర్వే బృందాలు తమ గ్రామాలకు వచ్చినప్పుడు అందుబాటులో ఉండి తమ సమాచారాన్ని అందజేయాలని ఆమె ప్రజలకు సూచించారు. ప్రస్తుతం ఉమ్మడిగా ఉన్న కుటుంబాలు విడిగా ఉండాలనుకుంటే కుటుంబ యజమానిగా ఉండవలసిన వారితో వేరుగా డిజిటల్ కార్డు పొందేందుకు సమాచారాన్ని సర్వే బృందాలకు తెలియజేసి నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. సర్వే బృందాలు గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు కొందరు కుటుంబ సభ్యులు అందుబాటులో లేనట్లయితే డిజిటల్ కార్డు నిమిత్తం ఫోటోను తీసుకునేందుకు సమయం ఇచ్చి వివరాలు సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఇడియం మహమూద్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



సర్వేను తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః ప్రభుత్వం కొత్తగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమం సాగుతుంది. ఈ సర్వే కార్యక్రమలను ఎప్పటికప్పుడు తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తనిఖీలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ తాండూరు మున్సిపాల్టీ పరిధిలోని మలిరెడ్డి పల్లి కాలనీ ఒక్కటవ వార్డు లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తీరు తేన్నులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే పారదర్శకంగా చేపట్టాలి

• జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ఇంటింటి సర్వే పారదర్శకంగా చేపట్టాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతంపోట్రూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు జిల్లాలోని మూడు చింతలపల్లి మండలంలోని పోతారం గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇంటింటి సర్వేలో నమోదైన వివరాల నివేదికను జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తో కలిసి కలెక్టర్ గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటింటి సర్వేలో తప్పులు జరగకుండా పకడ్బందీగా వివరాలను నమోదు చేయాలని కోరారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళలను యజమానిగా నమోదు చేయాలన్నారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలోని కొన్ని సమస్యలను తీర్చాలని కలెక్టర్ గౌతం కు వినతులను అందజేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునీకరణ పద్ధతిలో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేయాలి

• తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః జిల్లాలోని మూడు చింతలపల్లి మండలం లో నూతనంగా నిర్మిస్తున్న తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను సరియైన విధంగా భద్రపరిచేలా స్ట్రాంగ్ రూములను ఆధునీకరణ పద్ధతిలో నిర్మించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అద్దె భవనంలో ఉంటున్న తహశీల్దార్ కార్యాలయం యొక్క సొంత భవన నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ, కార్యాలయ నిర్మాణంలో రికార్డులను సరియైన విధంగా భద్రపరిచేలా చూడాలని తహశీల్దార్ వెంకట నరసింహారెడ్డి కి సూచించారు. కంప్యూటర్ గదులు, సిబ్బందికి, కార్యాలయానికి వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఇంకా ఎన్ని రోజులలో నిర్మాణం పనులు పూర్తవుతుందని, ఇప్పటివరకు ఎన్ని నిధుల ఖర్చు అయిందని, ఇంకా ఎంత ఖర్చవుతుందని, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, తహసిల్దార్ వెంకట నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

## పంటపొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి



పరిగి రూరల్ న్యూస్ (అక్టోబర్ 04)ః పరిగి మండలం రాపోలు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రజిత రైతులు వేసి పంటలను పరిశీలించారు. పంటలకు రైతులు ఎప్పటికప్పుడు సమయానికి పిచికారి మందులు చేయడం అలాగే కావలసిన తగు జాగ్రత్తలు తీసుకొని కాపాడుకోవాలని రైతులకు తెలిపారు. వీరితోపాటు రాపోలు గ్రామఇన్చార్జి ఏ ఈ ఓ శశాంక్, అదేవిధంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నాగవర్ధన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జి.వెంకటేష్ ,గ్రామ రేషన్ డీలర్ కట్ట.పెంటయ్య యువకులు కలీం ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఉత్పత్తుల ఆదరణ పెరిగింది

• చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
• జినుగుర్తి ఏకలవ్య ఫౌండేషన్ సందర్శన



జినుగుర్తి ఏకలవ్య ఫౌండేషన్ను సందర్శిస్తున్న ఎంపి కొండా.

తాండూరు రూరల్,మేజర్న్యూస్(అక్టోబర్ 04): ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెరిగాక సేంద్రియ ఆహార ఉత్పత్తులకు ఆదరణ పెరిగిందని చేవెళ్ల ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని జినుగుర్తి గ్రామ సమీపంలో ఉన్న ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... జినుగుర్తి ఏకలవ్య ఫౌండేషన్ వంద ఎకరాల్లో సేంద్రియ వ్యవసాయంతో పాటు వ్యవసాయ కళాశాల, గురుకుల పాఠశాల, గోశాల నిర్వహించడం అభినందనీయమన్నారు.ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా రైతు సంఘాలు ఏర్పాటు చేసి సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ ఇవ్వడం మంచి పరిమణం అని అన్నారు. సేంద్రియ ఉత్పత్తుల వినియోగంపై ప్రజల్లో అసక్తి పెరిగిందన్నారు.అనంతరం సేంద్రియ ఉత్పత్తులతో తయారు చేసిన స్వచ్ఛమైన



ఏకలవ్య ఫౌండేషన్లో సేంద్రీయ ఉత్పత్తులను పరిశీలిస్తున్న ఎంపి కొండా.

నెయ్యి, సబ్బులు, బెల్లం, పసుపు, బిస్కెట్లు, ఆవు ఆవు మూత్రం(గో ఆర్కె), ముడి బియ్యంలను పరిశీలించారు. సేంద్రియ ఉత్పత్తులను ఎంపీ కోనుగోలు చేశారు.

★సాందీపని గురుకులం సందర్శన....

అనంతరం ఏకలవ్య ఫౌండేషన్లో ప్రారంభమైన సాందీపని గురుకులంను ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి సందర్శించారు. అక్కడే ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ప్రస్తుతం ఈ యేడాది 4వ తరగతి నుంచి తరగతులు ప్రారంభమయ్యాయని చెప్పారు. సిబిఎస్సి సబ్జెక్టుతో పాటు 64 కళలు ఆధారంగా ఎవైనా నాలుగు వృత్తివిద్యా కోర్సులు నేర్పిస్తామని చెప్పారు. ఆత్మవిశ్వాసం, ధైర్య సాహసాలను పెంపొందించడంలో భాగంగా యోగ, ధనుర్విద్య, మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీ శిక్షణ ఇస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పరి రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు మల్లేశం,మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, కౌన్సిలర్ అంతారం లలత, నాయకులు బంటారం భద్రేశ్వర్, నరేందర్ రెడ్డి, సందీప్, కిరణ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి



## షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్నగర్, మేజర్న్యూస్ (అక్టోబరు04) ః కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామ పరిధిలో ఉన్న గొల్లకుంట తండా, జీడిగడ్డ తండాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల, తండాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ వెన్నంటే ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్గాంధీ ఆశయాల సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వారి ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ముందుకు పోతుందన్నారు. ఇందులో భాగంగానే గొల్లకుంట తండాలో రూ.75 లక్షలు, జీడిగడ్డ తండాలో రూ.20 లక్షలతో ఏర్పాటు చేస్తున్న బీటీ రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్రాజ్ గౌడ్, సీనియర్ నేతలు వై. యాదయ్య యాదవ్, చెంది తిరుపతి రెడ్డి, గిరిజన నేత శ్రీను నాయక్, మాజీ ఎకంపీటీసీ వాడ్యాల నర్సింహ్మా రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఈరమోని రాజు, జాంగారి జంగయ్య, జాంగారి రవి, తుప్పరి శేఖర్, ఎనిమి గణేష్, చాకలి కృష్ణ, మధుసూదన్ రెడ్డి, ముకుంద గౌడ్, చిన్న శివరాజ్ గౌడ్, అఖిల్ గౌడ్, దిర్శనం వెంకటేష్, మట్ట వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమ్మేళనంను విజయవంతం చేయాలి

• ఎమ్మెల్యే కాలె యాదయ్య



సన్మాన సభ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

చేవెళ్ల, మేజర్న్యూస్ (అక్టోబర్ 4) ః చేవెళ్ల నియోజకవర్గంలోని 5మండలాల ఉపాధ్యాయ సమ్మేళన సన్మాన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే కాలె యాదయ్య శుక్రవారం పరిశీలించారు. చేవెళ్ల మండలం మల్కాపూర్ స్టేజీ సమీపంలో పద్మావతి కన్వెన్షన్లో అక్టోబర్ 5న శనివారం ఉదయం 10గంటలకు సన్మాన సభ ఉంటుందని తెలిపారు. ఈసన్మాన సభకు మంత్రులు శ్రీధర్బాబు, దామోదర్ రాజనర్సింహ్మా, స్పీకర్ గడ్డం ప్రసాద్, విద్యాసంస్థల చైర్మెన్ ఏ.మురళి, ఎమ్మెల్యేలు ప్రకాశ్గౌడ్, రాంమోహ్మన్రెడ్డి, మనోహర్రెడ్డి, అరికెపూడి గాంధీలతో పాటు జిల్లా అధికారులు హాజరవుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్రెడ్డి, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, ఉపాధ్యాయులు పోచయ్య తదితరులు ఉన్నారు.

# బైక్పై రాంగ్ రూట్ ప్రయాణం

• ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04):పల్సర్ బైక్పై ఇద్దరు వ్యక్తులు రాంగ్ రూట్లో వచ్చి యాక్టివా బైక్ ను ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. రాజేంద్రనగర్ అత్తాపూర్ కు చెందిన మహమ్మద్ అక్తర్ మేనల్లుడు మొహమ్మద్ అబ్దుల్ అలీ (18) విద్యార్థి. బాలాపూర్ మండలం, జల్ పల్లి గేట్ సమీప నివాసి. ఈనెల 4న శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో తన యాక్టివా బైక్ పై ఇంటి నుండి కూరగాయలు కొనేందుకు బయటకు వెళ్లాడు. బైక్ పై వెళ్తూ బాబా కాంటా సమీపానికి చేరుకున్నాడు. ఆ సమయంలో పల్సర్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు రాంగ్ రూట్ లో అతివేగంగా నిర్లక్ష్యంగా వచ్చి ముందువైపు నుండి యాక్టివా బైక్ ను ఢీకొన్నారు. దీంతో మొహమ్మద్ అక్తర్ మేనల్లుడు అబ్దుల్ అలీకి తీవ్ర రక్తస్రావం జరగగా. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. స్థానికుల ద్వారా ఫోన్ లో సమాచారం అందుకున్న అక్తర్ వెంటనే అక్కడికి చేరుకొని అతని మేనల్లుడుని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అతని మేనల్లుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. తన మేనల్లుడి మృతికి కారణమైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని అక్తర్ పహడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోళ్ళకు ఏర్పాట్లు చేయాలి

● మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి ● 7 నుంచి అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ● కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బుల జమ ● రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశం ● ఈ సారి రూ. 500లు అదనపు బోనస్ ● తాలు లేకుండా చూసుకోవాలి ● సన్న, దొడ్డు వడ్ల సేకరణకు వేరు వేరు లాట్లు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(అక్టోబర్ 04):
జిల్లాలో వాన కాలం వారి ధాన్యం కొనుగోళ్లకు రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందుకు సంభందించి అదనపు కలెక్టర్ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు, ధాన్యం కొనుగోలు సేకరణ కేంద్రాల ఇంచార్జీలు, రైస్ మిల్లుల యజమానులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో వానాకాలం 2024-25 కాలానికి సంబంధించిన 'ధాన్యం సేకరణ' పై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం మొదటిసారిగా రేషన్ కార్డుదారులకు జనవరి - 2025 నుండి సన్నబియ్యం పంపణీ చేయాలని నిర్ణయం తీసుకున్నదని, అందుకుగాను రైతులకు క్వింటాలుకు రూ.500 లు అదనపు బోనస్ ఇవ్వనుందన్నారు. దీనితో, రైతుల నుంచి సన్నధాన్యం సేకరనకు అనుమతినిచ్చిందన్నారు. ఈ నేపద్యంలో ఏ.ఈ.వో లు ముందస్తుగా రైతులకు అవగాహణ కల్పించి, తడి, తాలు, దుమ్ము లేని, ఆరబెట్టిన ధాన్యం తీసుకు వచ్చేలా చూడాలన్నారు. తీసుకోవాలన్నారు. వరికోత సమయంలో వరినూర్పిడి యంత్రాల యాజమానులతో చర్చించి, క్రమపద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చేలా చూడాలన్నారు. ఇతర రాష్ట్రాల ధాన్యం జిల్లాలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే, ధాన్యం కొనుగోలు సమయంలో కేంద్రాలలో సన్న వడ్లకు, దొడ్డు వడ్లకు వేరు వేరు విభాగాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సన్న వడ్ల గన్ని బాగులపై ఎస్ అనే అక్షరంతో పాటుగా జిల్లా సెంటర్ కోడ్ ఉండేట్లు చుసుకోవాలన్నారు. సన్న వడ్ల లోడ్ ను, దొడ్డు వడ్ల లోడ్ లను వేరు వేరుగా రైస్ మిల్లులకు పంపాలని, ఆ మేరకు రిజిస్టర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని, ఆయా కొనుగోలు కేంద్రాల ఇంచార్జీ లను అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వ నియమాల ప్రకారం అన్నీ రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. 7 నుంచి జిల్లాలో ప్రతి కొనుగోలు కేంద్రం ప్రారంభం కావాలన్నారు. రైస్ మిల్లుల యజమానులు సన్న వడ్ల దిగుమతుల సమయంలో తగు జాగ్రతలు పాటించాలని, వాటిని ప్రత్యేక లాట్లు వేసి, సెపరేటు రిజిస్టర్లు నిర్వహించాలని, క మిల్లుల వద్ద వడ్లు దింపుకినే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. రైతు ధాన్యం అమ్మిన 48 గంటలల్లోనే వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. సమిష్టిగా పనిచేసి జిల్లాకు, ప్రభుత్వానికి ధాన్యం కొనుగోలులో మంచి పేరు తీసుకురావాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు

## అందజేసిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం.



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆక్టోబర్ 04) : కార్మికుల అభ్యునతికి నిరంతరం కృషి చేస్తున్నామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని తన నివాసంలో దసరా పండుగ సందర్భంగా శుక్రవారం సోదరులు బోయపల్లి సత్తిరెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డిలతో కలసి తల్లిదండ్రులు బోయపల్లి మల్లారెడ్డి ధనలక్ష్మీల చేతుల మీదుగా మొత్తం విలీన గ్రామాల కార్మికులతో సహా 360 మందికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఆనందంగా ఉన్నప్పుడే మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంటుందని, వారి ఆనందంలో భాగస్వామ్యం కావడానికి గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతి ఏడాది దసరాకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం ఆనవాయితీ వస్తుందని అన్నారు. దసరా పండుగను కార్మికులు ఆనందంగా జరుపుకోవడానికి ప్రతి ఏడాది నూతన వస్త్రాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని, కార్మికులు ఆనందంగా ఉన్నప్పుడే రెట్టింపు ఉత్సహంతో పని చేస్తారని తెలిపారు. కార్మికుల శ్రమకు వెలకట్టలేమని, మున్సిపాలిటీ పారిశుధ్యంగా ఉందంటే అది కార్మికుల కృషితోనేనని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలసి మున్సిపల్ కార్మికులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరా రెడ్డి, శానిటేషన్ ఇన్స్‌ఫెక్టర్ వాణి, నాయకులు, కుటుంబ సభ్యులు కరుణాకర్, ఉమ శంకర్, రఘురాంరెడ్డి, ప్రణాత్, వర్శిత్, రవీందర్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో

# విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః మండలం పరిధిలోని పగిడిపల్లి (జుంటు పల్లి ప్రాజెక్టు దగ్గర) గ్రామ శివారులోని భూమిలో 33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని శుక్రవారం విద్యుత్ శాఖ,రెవిన్యూ శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ప్రత్యేక సహకారముతో సబ్ స్టేషన్ మంజూరు అయిందనిలో వోల్టేజ్ సమస్యల పరిష్కారంతో పాటు, నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఎన్నో సంవత్సరాల కల నెరవేరుతుండడంతో జుంటుపల్లి, పగిడిపల్లి, అక్కంపల్లి, రేండ్లగడ్డ తండా వివిధ గ్రామాల ప్రజలు జుంటుపల్లి ప్రాజెక్టు ఆయకట్టు కింద రైతులు పెద్ద ఎత్తున వరి సాగు చేస్తుంటారు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ రవి, సర్వేయర్ దుర్గయ్య, లైన్ ఇన్స్పెక్టర్ రాములు, జుంటుపల్లి లైన్ మెన్ దౌలాపూర్ అంజి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భీమప్ప, జుంటుపల్లి, పగిడిపల్లి ప్రజలు యువ నాయకులు దేవనూర్ రఫీక్, నడిమింటి శ్రీనివాస్, అప్తగిరి రాజు, వెంకటేష్ కోట అంజిలప్ప,ఎంధు, శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డి ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● గొట్టిక రాజశేఖర్ రెడ్డి ● కోటబాసుపల్లిలో ఘనంగా ఇంద్రారెడ్డి జయంతి వేడుకలు



ఇంద్రన్నకు నివాళులర్పిస్తున్న దృశ్యం.



ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున రాజశేఖర్ రెడ్డి.

తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 04)ః ఇంద్రారెడ్డి ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గొట్టిక రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మాజీమంత్రి, ప్రస్తుత విద్యాశాఖమంత్రి సబితారెడ్డి భర్త పటోళ్ల ఇంద్రారెడ్డి జయంతి ఉత్సవాలు తాండూరు మండల పరిధిలోని కోటబాస్ పల్లి గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాబన్న పిలుపు మేరకు( నరసింహ రెడ్డి )ఆయన బంధువులు గుటిక రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ మాజీ మంత్రి ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను గుర్తిస్తూ ఆయనను స్మరించుకుంటూ ఇంద్రారెడ్డి హమారా హాయ్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, బంధువులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆక్టోబర్ 04) : పోచారం మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామంలో సీసీ రోడ్డు పనులను శుక్రవారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు పోచారం గ్రామంలో పోచారం నుండి సంస్కృతి టౌన్ షిప్ లింక్ రోడ్డును దాదాపు రూ.25లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపిట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పనుల్లో నాణ్యతలోపించకుండా పనులు పూర్తి చేయాలని సదరు గుత్తేదారుకు సూచించారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో కనీస సదుపాయాలు రోడ్డు, డ్రైనేజీ, తాగునీరు కల్పించడానికి కౌన్సిల్ పెద్ద పీఠవేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వీరా రెడ్డి, ఏఈ మహిపాల్, నాయకులు సామల బుచ్చిరెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రామ పంచాయతీ సిబ్బంది శిక్షణ



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04)ః మిషన్ భగీరథ శాఖ ద్వారా గ్రామపంచాయతీ సిబ్బందికి నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు శుక్రవారం నాడు జాఫర్ పల్లిలో ఉన్న నీటి శుద్ధి కేంద్రంలో సిఈ చంద్ర మౌళి, ఈఈ చల్మారెడ్డి శిక్షణతో పాటు ప్లాంట్ లో పంపింగ్ ఎలా జరుగుతుంది అనే విషయం పట్ల ప్రాక్టికల్‌గా వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహేశ్ బాబు, డిప్యూటీ ఈఈ సుబ్రమణ్యం, ఎంపిఒ సోమలింగం, ఏఈ కిరణ్ కుమార్, టీఓటీ ఉదయ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కపల్లిలో గాయత్రిదేవిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని





మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో దేవీశరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. తొమ్మిదిరోజుల పాటు కొనసాగే ఉత్సవాలలో భాగంగా రెండో రోజు అమ్మవారు గాయత్రీదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యాచారపు బిక్కయ్య, తిరుపతమ్మ దంపతులు, యాచారపు కిట్టు, జంగమ్మ దంపతుల ఆధ్వర్యంలో దుర్గాభవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని ఉత్సవకమిటి సభ్యులు, దుర్గాభవానీ దీక్షాదారులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గాభవానీ దీక్షా భక్తులు యాచారపు బిక్కుగౌడ్, ఆదిమల్ల గిరి, దండు కార్తిక్‌గౌడ్, సందీప్ గౌడ్, ఐశ్వరాచారి, లక్ష్మణాచారి, ఉత్సవకమిటి గౌరవాధ్యక్షులు దండు శ్రీనివాస్‌గౌడ్, ఉత్సవకమిటి సభ్యులు, గ్రామస్థులు యాచారపు సంజీవ, సిరుసవాడ లక్ష్మయ్య, కె.అంతిరెడ్డి, కల్లు తిరుపతిరెడ్డి, యాచారపు రాములుగౌడ్, మునుకుంట్ల ప్రవీణ్‌గౌడ్ మాయాచారి, మునుకుంట్ల ప్రవీణ్‌గౌడ్, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# సమాజంలో భక్తిభావం పెంపొందాలి : మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు04) ః మానవ సమాజంలో ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెంపొందాలని, రోజువారి జీవితంలో భగవధ్యానానికి సమయం కేటాయించడం అలవాటు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో క్షే త్ర పాలకులైన గరుత్మంతుడు, హనుమంతుడి విగ్రహాల ఏర్పాటుకు ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా నూతన ఆలయ గోపురం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర పాలకులే ఆలయానికి రక్షగా ఉంటారన్నారు. ఆలయాన్ని దర్శించిన భక్తులు ముందుగా క్షేత్ర పాలకుల దర్శనం తర్వాత స్వామి వార్లను దర్శించుకోవాలన్నారు. ప్రతి హిందువు నిత్యం దైవ పూజ చేయడం అలవాటు చేసుకోవాలన్నారు.

నవరాత్రుల ఏర్పాట్ల పరిశీలన

పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు చేసిన ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు పరిశీలించారు. అనంతరం ఆలయంలో కొలువైన దుర్గా దేవి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలలో దర్శనమిచ్చే అమ్మవారు ఎంతో మహిమగలదన్నారు. నవరాత్రుల్లో అమ్మవారిని పూజిస్తే పది జన్మల పాపాలు తొలగిపోతాయన్నారు. అనంతరం ప్రతిరోజు అమ్మవారికి పెట్టే నైవేద్యం, భక్తులకు అందించే తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిశోర్, కౌన్సిలర్ ప్రతాప్‌రెడ్డి, భక్తులు భూపాల్ ఉన్నారు.

# పేద విద్యార్థికి యువనాయకుడు చేయూత

## -పేద విద్యార్థులకు సహాయసహకారాలు అందిస్తా

## -బీజేపీ యువనాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 4) ః కాళోజి మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించిన పారిశుద్ధ్య కార్మికుడు కందాడ సాయన్న కుమార్తె చదువు కొరకై చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి తనయుడు, బీజేపీ యువనాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి తన ఉదారతను చాటుకున్నాడు. ఇందు చదువుకొరకై రూ.1లక్ష ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ప్రకటించారు. ఆర్థిక సహాయానికి సంబంధించిన నగదును శనివారం విద్యార్థిని కుటుంబ సభ్యులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా బీజేపీ యువనాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి మాట్లాడుతూ.... గ్రామపంచాయతీలో పారిశుద్ద కార్మికుడిగా పనిచేస్తూ తన కుమార్తెను ఉన్నత చదువులు చదివించి కాళోజి మెడికల్ యూనివర్సిటీలో ఫ్రీ సీట్ సాధించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు తనవంతు సహాయం సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు.

# మండల ప్రత్యేకాధికారిణిగా బాధ్యతలు చేపట్టిన ఏడిఏ ఆదిలక్ష్మి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): ఆమనగల్లు మండల ప్రత్యేక అధికారిణిగా వ్యవసాయ సబ్ డివిజనల్ ఉప సంచాలకురాలు ఆదిలక్ష్మి శుక్ర వారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అధికారులు, ఉద్యో గుల సహకారంతో మండ లంలోని అన్ని గ్రామపంచాయతిలలో ప్రజా సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. గ్రామాలలో ఏవైనా సమస్యలుంటే ఎంపిడిఓ దృష్టికి గాని నేరుగా తనదృష్టికి గాని తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రేషన్ షాపుకు వెళ్లిన యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04): బియ్యం కొనుగోలు కోసం రేషన్ షాపుకు వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ, సబితా ఇంద్రారెడ్డి కాలనీకి చెందిన చెల్లంగుల అలివేలు చిన్న కుమార్తె చెల్లంగుల వసంత(22) పదవ తరగతి వరకు చదివి ఇంట్లోనే ఉంటుంది. ఈ నెల 3న గురువారం ఉదయం ఎనిమిది గంటలకు బియ్యం కొనుగోలు కోసం రేషన్ షాపుకు వెళ్లి సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాలేదు. ఆమె గురించి ఆమె తల్లి అలివేలు చుట్టుపక్కల ప్రాంతాల బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. ఆమె ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగా అది స్విచ్ ఆఫ్ అని ఉంది. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆమె తల్లి అలివేలు పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గ్రామ మంచినీటి సహాయకులకు కొనసాగుతున్న శిక్షణ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 04):ఆమనగల్లు మండలం రాంనుంతల రైతువేదికలో మిషన్‌భగీరథ పథకంలో పనిచేస్తున్న ఆమనగల్లు, కడ్తాల్ మండలాల పరిధిలోని గ్రామపంచాయతిల మంచినీటి సహాయకులకు కొనసాగుతున్న శిక్షణా కార్యక్రమం శుక్రవారం రెండోరోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి మిషన్‌భగీరథ అధికారులు హాజరై గ్రామపంచాయతిల మల్టిపర్పస్ వర్కర్లకు మోటార్ పంప్ సెట్ల మరమ్మత్తులు, నీటి లీకేజీలను అరికట్టడం తదితరాలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా భగీరథ పథకం మండల ఏ.ఇ.ఇ శరత్ మాట్లాడుతూ ఈనెల 6వరకు మంచినీటి సహాయకులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆమనగల్లు, కడ్తాల్ మండలాల గ్రామపంచాయతిల్లో పనిచేస్తున్న వాటర్‌మెన్లు, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

# లింగారెడ్డి కుంటను కబ్జాచేసినవారిపై కఠినచర్యలు చేపట్టాలి

## - నాగిల్ల మాజీ సర్పంచ్ పల్లేటి జంగయ్య



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఉదాసీనత, సంబంధితశాఖల అధికారుల పర్యవేక్షణ లేమితో మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల చెరువు కుంటలు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురై కనుమరుగవుతున్నట్లు నాగిల్ల మాజీ సర్పంచ్ పల్లేటి జంగయ్య ఆరోపించారు. తమ నాగిళ్ల గ్రామ రెవెన్యూశివారు 273 సర్వే నెంబర్‌లో 5ఎకరాల13 గుంటల శిఖం భూమి రికార్డు పరంగా లింగారెడ్డికుంట పేరిట పూర్తి విస్తీర్ణంలో ఉండగా గత రెండు సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన ఈ కుంట చుట్టుపక్కల రైతులు సుమారు 2ఎకరాల శిఖం భూమిని కబ్జా చేసి అక్రమంగా రోడ్డు నిర్మాణం చేసుకున్నాగాని సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని ఆయన మండిపడ్డారు. లింగారెడ్డి కుంట భూమిని ఆక్రమణల నుండి రక్షించాలని గ్రామస్థులు చిన్ననీటిపారుదల శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికి పట్టించుకోలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు నాగిల్ల లింగారెడ్డికుంటను కబ్జా చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోని కబ్జాదారుల నుండి శిఖం కుంట భూమిని కాపాడాలని కోరుతూ మాడ్గుల తాహాసిల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు మాజీ సర్పంచ్ వివరించారు.

# శ్రీ బాల త్రిపురసుందరిదేవి అలంకారముగా దర్శనం





మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోంబరు 04): దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో రెండవ రోజు శ్రీకాత్యాయిని దేవి అలంకారముతో భక్తులకు దర్శనం ఇచ్చిరు. శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ, ఫలరసాభిషేకము,సహస్రనామార్చన, హోమాంమంత్రపుష్పం,తీర్ధప్రసాద వితరణ,కుంకుమార్చన ,మహామంగళహారతి, తదితరు కార్యక్రమాలు నిర్వహించారు.పూజ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అల్లే కుమార్,ఓగ్గు శంకర్‌లావణ్య,అన్నదానం తెలీజరీ మంగమ్మ లక్ష్మయ్య ,ఈఓ మురళీకృష్ణ, అర్చకులు వీరేశం, రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ ఏడవ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు

## - కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ పరిధిలోని పద్మ శ్రీ కాలనీ, డాక్టర్స్ కాలనీ, నరసారెడ్డి కాలనీల ప్రధాన సమస్యలు అయిన డ్రైనేజీ, వాటర్ లైన్, సీసీ రోడ్లు, డ్రైనేజీ, వాటర్ లైన్, సీసీ రోడ్డు డెవలప్‌మెంట్‌పై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు కార్పొరేటర్ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే అన్ని సమస్యలను సావధానంగా విన్నారని వివరించారు. సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చూడాలని కోరినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వర్, ఠాకూర్, మస్తాన్, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో దైవచింతన కలిగి ఉండాలి

● కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్



విరాళం అందిస్తున్న గోపాల్ నాయక్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః ప్రతి ఒక్కరిలో దైవచింతన కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం పరిధిలోని ఇప్పాయిపల్లి లో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవా కమిటీ సభ్యులకు రూ.5వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాల్ రెడ్డి, జంగం మల్లయ్య, నందు, మందుల శంకర్, కిష్టయ్య, మల్లయ్య, రఘు, మధు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 5101 హైబ్రిడ్ పంట క్షేత్ర ప్రదర్శన




మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04)ః రైతులకు హైటెక్ సీడ్ ఇండియా కంపెనీ వారు రంగారెడ్డి జిల్లా మేనేజర్ భరత్ రెడ్డి స్టేట్ హెడ్ విజయ రెడ్డి మార్కెటి ంగ్ కోఆర్డినేటర్ బిందు సంతోష్ రాజులు మొక్కజొన్న పంట పైన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామ సమీపంలో రైతుల మొక్కజన్న పొలాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ హెడ్ విజయ రెడ్డి మాట్లాడుతూ మొరంగ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి పొలం లో ప్రదర్శన నిర్వహించి ఘనంగా ఆయనను సన్మానించారు. 5101 ప్రత్యేకత అధిక దిగుబడి మార్కెట్లో మంచి ధర పొడువు రకం మొక్కజొన్నలో సోకే తెగుళ్ళు అన్నిటికి తట్టుకునే శక్తి అత్యధిక న్యానత గింజలు కలిగి ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు భారీ సంఖ్యలో వచ్చి 5101 సోనా హైబ్రిడ్ ఫలితాలను ప్రత్యక్షంగా పరిశీలించి ఈ విత్తనాలను వాడితే అధిక దిగుబడి వస్తుందని తెలిపా రు. హైబ్రిడ్ పంట ప్రదర్శన విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కిష్టారెడ్డి, మాణిక్ రెడ్డి, నరసింహారెడ్డి, పాండురంగ రెడ్డి, మాణిక్యం, నర్సింలు, దేవరాజ్, బాబు, ప్రవీణ్, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి

● కాంగ్రెస్ పార్టీనాయకులు రాఘవేందర్ రెడ్డి




దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04)ః దోమ మండల పరిధిలోని దొంగఎంకేపల్లి, దోర్నాల్ పల్లి, దిర్సంపల్లి తండాలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా మహిళలకు ఉచిత సబ్సిడీ గ్యాస్ పత్రాలను పరిగి శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుం దని,ఇప్పటికే చాలా వరకు హామీలు అమలు చేసిందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో యజ్ఞ మహోత్సవం



యజ్ఞ మహోత్సవం నిర్వహిస్తున్న భక్తులు.



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ఃదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుల్కచర్ల శివారులోని కొలువైన కాళికాదేవి ఆలయం దగ్గర శుక్రవారం యజ్ఞ మహోత్సవ కార్యక్రమం కుల్కచర్లకు చెందిన వడ్ల రాజశేఖర్ చారి, సింధుజ కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం యజ్ఞ మహోత్సవం నిర్వ హించారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పతంజలి రమేష్ ఆచార్యులు, రాఘ వేందర్ చారి, కుటుంబ సభ్యులు రమాదేవి, వినోద్ చారి, పావని, నరేష్ చారి, లావణ్య, సహస్ర, సాత్విక్ చారి, వరుణ్ తేజ్ చారి, పాల్గొన్నారు.

## అంగడిరైచూర్‌లో దొంగల హల్‌చల్




కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 4): కొడంగల్ మండల పరిధిలోని అంగడిరై చూర్ గ్రామంలో దొంగలు హల్‌చల్ సృష్టించారు. కొడంగ ల్ ఎస్సై జీవీ.సత్యనారా యణ తెలిపిన వివరాల మేరకు... గురువారం రాత్రి గ్రామంలోని మూడు ఇళ్లలో దొంగలు చొరబడి బంగారు అభరణాలు, నగదు (దాదాపు రూ.1లక్ష 30వేలు) దోచుకువెళ్లినట్లు ఎస్సై తెలిపారు. సీసీ పుటేజీ ద్వారా ఆధారాలు సేకరించి, కేసు నమోదుతో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాలనీల్లో అనుమానాస్పద, గుర్తు తెలియని వ్యక్తుల కదలికలపై డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ప్రతీ కాలనీ, ఇంటి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.
4 ఆబీద్ 3: ఈ వార్తకు సంబంధించిన ఫోటో

## కీసరగుట్టలో స్వర్ణకవచ శివ దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

### కన్నుల పండువగా చండీ హెూమం



కీసర,మేజర్ న్యూస్: శ్రీ భవాని శివ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కీస రగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆల యంలో శ్రీ స్వర్ణ కవచ శివ దుర్గాదేవి అలంక రణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు చండీ హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నాగలింగం శర్మ దంపతులు, ఆలయ ఈవో కట్టా సుధాకర్ రెడ్డి చండీ హెూమంలో పాల్గొన్నారు.



## పంట సాగులో అధికారుల సూచనలు పాటించాలి

● జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 4): రైతులు పంటల సాగులో అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని, మోతాదుకు మించి ఎక్కువగా మందులను పిచికారి చేయరాదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కొడంగల్ మండలంలోని ధర్మాపూర్‌లో రైతులు సాగు చేస్తున్న పంటలను ఆయన పరిశీలించారు. పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సలహాలు, సూచనలు చేశారు. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ అధికారుల దగ్గర ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏఈవో దేవేందర్, రైతులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04)ః ఫ్యామిలీ డిజిటల్ కార్డు పథకంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాబడిన దోమ మండల పరిధిలోని ఖమ్మం నాచారం గ్రామ పంచాయతీ లో రెండవ రోజు శుక్రవారం నాడు అధికారులు సర్వే నిర్వహించారు.గ్రామంలో ఇళ్ల సంఖ్య 110 కి గాను 85 ఇళ్ల ను ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పూర్తి చేశారు. ఈ కార్యక్రమలో ఎంపిడిఓ మహేష్ బాబు, తహసీల్దార్ పురుషోత్తం, ఎంపిఒ సోమలింగం, పంచాయతీ కార్యదర్శులు అలీం, జమిల్, విజయ్ కుమార్, వినోద్, రవి, జమీర్, జేఏ శ్రీనివాస్, సీసీ ఆంజమ్మ, అంగన్ వాడి టీచర్ అనిత, ఆశ శోభ, విఓఏ అలివేలు మరియు మాజీ సర్పంచ్ యాదయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

● డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



నూతన చికెన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న భీంరెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ఃయువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసాని భీంరెడ్డి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని తుల్జా భవాని చికెన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక రంగంలో ఆర్థిక పురోగతిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, సేవాలాల్ సేన తాలూకా అధ్యక్షుడు భాస్కర్ నాయక్, కాంగ్రెస్ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు రాంచందర్ నాయక్, స్థానిక నాయకులు వినోద్, లాలు, శ్రీను, గోపాల్, భారత్, వడ్య శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డికి ఘన సన్మానం



చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః ఇటీవల వికారాబాద్ జిల్లాకు నూతనం గా వచ్చిన జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి చౌడాపూర్ మండలానికి పంట పొలాలను పరిశీలించడానికి మొదటిసారి వచ్చిన సందర్భంగా చౌడాపూర్ మండల ఫర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు మోహన్ రెడ్డిని,ఏ.ఓ వీరస్వామిని, ఏఈఓలు విశ్వనాథ్, వంశీకృష్ణను ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు ఘన ంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీలర్స్ సభ్యులు బి. వెంకటే ష్,శ్రావణ్ కుమార్,శివకుమార్,కళ్యాణ్ నరసింహ,పవన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి

★జోహార్ ఇంద్రన్న.... అమర్ హై ఇంద్రన్న... నినాదాలతో హోరెత్తేయ్ ★ బడంగ్పేట్ కార్పొరేషన్లో బలం బలగం... ★కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి






బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 04): మహానేత ప్రజల మనిషి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి జన్మదిన పుష్కరించుకొని ఇంద్రన్న బలం బలగాలతో జోహార్ ఇంద్రన్న... అమరహే ఇంద్రన్న... నినాదలతో బడంగ్పేట్ కార్పొరేషన్లో హోరెత్తేయ్.మహేశ్వరం నియోజకవర్గంలోనీ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్పేట్ చౌరస్తాలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం రామ్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఇంద్ర రెడ్డి పాత్ర కీలకమైందినీ అన్నారు. స్థబ్దుగాఉన్న తెలంగాణ ఉద్యమం నడిపిన ఘనత ఆయనకే దక్కతుందని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఊపిరిగా బతికిన గొప్ప నాయకుడు ఇంద్రారెడ్డి అని కొనియాడారు. ఇంద్రారెడ్డి ఆశయాలు కొనసాగిస్తున్న మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బాటలో తామంతా నడుస్తామని నాయకులు చెప్పారు. ఇంద్రారెడ్డి బలం బలగాలు వాడవాడలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, కార్పొరేషన్ కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, చుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్, కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు, నాయకులు భీమిడి జంగారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, జెనిగా శ్రీనివాస్ యాదవ్, కర్రె బల్వంత్, గట్టు మైపాల్,మహేందర్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా నిలిచిన ఇంద్రారెడ్డి : మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి

### -ఘనంగా ఇంద్రారెడ్డి జయంతి వేడుకలు



చేవెళ్ల, మేజర్న్యూస్ (అక్టోబర్ 4) : పేద ప్రజలకు అండగా నిలిచి ఎన్నో విశేష సేవలందించిన పోరాటయోదుడు దివంగతనేత పట్లోళ్ల ఇంద్రారెడ్డి అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. దివంగత నేత ఇంద్రారెడ్డి 70వ జయంతి సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్న మాజీ హోంశాఖ మంత్రి ఇంద్రారెడ్డి విగ్రహానికి, అలాగే మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలోని ఇంద్రారెడ్డి సమాధిపై కుమారులు కార్తీక్రెడ్డి, కౌశిక్రెడ్డి, కళ్యాణ్రెడ్డి, కుటుంబ సభ్యులు, డీసీఎంఎస్ చైర్మెన్ పి.కృష్ణారెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, చేవెళ్ల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి మంత్రి సబితాఇంద్రారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ.... ఇంద్రారెడ్డి కుటుంబానికి రాజకీయ జీవితం ఇచ్చిన చేవెళ్ల ప్రాంత ప్రజలకు తమ కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.తరాలు మారిన యుగాలు గడిచిన ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివని కొనియాడారు. రాజకీయ జీవితం ఇచ్చిన చేవెళ్ల గడ్డ ప్రజలను ఎప్పుడు మార్చిపోలేమన్నారు. ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వికారాబాద్ జిల్లా జడ్పీవైస్ చైర్మెన్ విజయ్కుమార్, మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్పటేల్, మాజీ ఎస్సీ కమిషన్ సభ్యులు చిల్కమర్రి నర్సింలు, నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు, చేవెళ్ల మాజీ ఎంపీపీలు మంగలి బాల్రాజ్, విజయలక్ష్మిరమణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, నాయకులు మాధవ్గౌడ్, మాణిక్యరెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు తదితరులు ఉన్నారు.

ఇంద్రారెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

దివంగత నేత పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తన రాజకీయ గురువు ఇంద్రారెడ్డి అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, పెద్దోళ్ల ప్రభాకర్, కర్నె శివప్రసాద్, శివారెడ్డి, ప్రసాద్, నరేందర్గౌడ్, నరేందర్రెడ్డి, హన్మంత్రెడ్డి, రాజు, అబ్దుల్గని, రాంచెంద్రయ్య, దయాకర్ తదితరులు ఉన్నారు.

## సమాజహితానికి పాటుపడేవారికి దుర్గాభవానీ కటాక్షం సిద్ధిస్తుంది

### – కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మా రెడ్డి



కడ్తాల్, మేజర్న్యూస్ (అక్టోబర్ 04): సమాజహితానికి పాటుపడేవారికి దుర్గాభవానీ కరుణా కటాక్షం సిద్ధిస్తుందని కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. అమ్మవారి అనుగ్రహం చేకూరి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా కడ్తాల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపాన్ని శుక్రవారం లక్ష్మినర్సింహ్మారెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులు, భక్తులతో కలిసి అమ్మవారికి చీరను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక, దైవ చింతన అలవర్చుకోవాలని, దైవభక్తి కలిగి ఉండాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను భారీ డీజే లకు తావివ్వకుండా భజన కార్యక్రమాలతో ఊరేగింపు నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు నాయక్, మాజీ వార్డు సభ్యులు నరేందర్రెడ్డి, మూడ అశోక్, శేఖర్ నేత, సాయి ప్రభు నిర్వాహకులు మహేందర్ రెడ్డి, మహేష్ గౌడ్, అశోక్ రెడ్డి,సన్నీ, వినయ్,తరుణ్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు ప్రేమయ్య మృతి

★నివాళులర్పించిన మాజీ మంత్రి రావుల చంద్రశేఖర్రెడ్డి, మాజీ జడ్పిటిసి దశరథ్నాయక్లు



కడ్తాల్, మేజర్న్యూస్ (అక్టోబర్ 04): కడ్తాల్ మండలం అన్మాస్పల్లి సమీపంలోని మహేశ్వర మహాపిరమిడ్ ట్రస్ట్ సభ్యులు ప్రేమయ్య గుండెపోటుకు గుర్రై శుక్రవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి రావుల చంద్రశేఖర్రెడ్డి, కడ్తాల్ తాజా మాజీ జడ్పిటిసి, జర్పుల రాధాకృషణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్నాయక్లు ప్రేమయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ప్రేమయ్య మృతదేహానికి నివాళులర్పించినవారిలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, సింగిల్విండో డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు భీమన్ తదితరులున్నారు.

## నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 04):11 కెవి సబ్ స్టేషన్ ఆర్ జి కే ఫీడర్ లో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ నాగిరెడ్డి లెనిన్ నగర్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ ఫీడర్ కింద త్రివేణి నగర్ చంద్ర నగర్, మురళీకృష్ణ నగర్, లోకాయుక్త కాలనీ సాయి నగర్ మల్లికార్జున నగర్, బృందావన్ కాలనీ గాయత్రీ హిల్స్ లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు. అదేవిధంగా 11 కెవి శివ సాయి నగర్ ఫీడర్లో 11 గంటల నుండి 12:30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని శ్రీనివాస్ తెలిపారు. ఆంజనేయ టవర్స్ సీతామడోస్ ఏజిఆర్ కాలనీ ఎం సి ఆర్ కాలనీ రోమా రెండు రోమా మూడు రోమా నాలుగు సుమా ప్యారడైజ్ వెంకటేశ్వర కాలనీ రామిడి చంద్రారెడ్డి కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని బడంగ్పేట్ ఏఈ ఆపరేషన్ శ్రీనివాస్ తెలిపారు.

## 38వ సబ్ జూనియర్ బాయ్స్ నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 04): నాదర్గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి 38వ సబ్ జూనియర్ బాయ్స్ నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ 2024 క్రీడల కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... క్రీడాలు ఉత్సాహం తోపాటు శారీరంగ దృఢంగా ఉంటారని అన్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ.... విద్యార్థులకు చదువుతోపాటు క్రీడాలు ఎంతో ముఖ్యమని మా యజమాన్యం ప్రోత్సహించడం విద్యార్థులు చురుకుగా పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు గూడెం ఇంద్రసేన, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్ల గూడెం శ్రీనివాసరెడ్డి, సుభాన్ యాదవ్, బంగారి అశోక్ కుమార్, స్కూల్ సిబ్బంది విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ బిజెపి సభ్యత్వ నమోద



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 04): మీర్పేట్లో 177, 182 బూతు స్థాయిలో ఇంటింటికి భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27 డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ఇన్చార్జి సంజయ్ గణాటి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదును చేయించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు భీమ్ రాజు, ప్రధాన కార్యదర్శి కోడూరు సోమేశ్వర్, ఓబిసి మోర్చా కోశాధికారి రమేష్, ఓబీసీ నాయకులు చిల్లంపల్లి రాజశేఖర్ ,సోషల్ మీడియా ఇంచార్జ్ సత్యం నార్సింగ్, ఓబీసీ మోర్చ ఇన్చార్జి బిక్షపతి యాదవ్,182 బూత్ అధ్యక్షుడు రుద్ర వెంకటేష్,177 బూత్ అధ్యక్షుడు కోట్ల గోపాల్, సత్తయ్య, భాస్కర్ చారి, అరవింద్,అనిల్, మాధవాచారి, దేవానంద్, గణేష్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రోత్సవాలు



ఆమనగల్లు, మేజర్న్యూస్(అక్టోబర్ 04): ఆమనగల్లు పట్టణంలో దేవీ శరన్నవరాత్రత్సోవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా స్థానిక మార్కండేయ దేవాలయంతో పాటు వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయం, పోతులూరి వీరబ్రహ్మేంద్ర కాళీమాత ఆలయంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపాలకు భక్తులు, ఆయా కమిటీల నాయకులు పెద్ద సంఖ్యలో చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు శుక్రవారం దుర్గాభవానీ మాత గాయత్రీ అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా మండపాల ఎదుట ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కండేయ దేవాలయ ప్రాంగణంలోని ఉత్సవమండపంలో పద్మశాలి సంఘం నాయకులు మసున ఆనంద్నేత, ఏలె నిరంజన్ నేత, అప్పం శ్రీను, అవ్వారి శివలింగం, ఆరుగొండ మధుసూదన్, చిలువేరు వాసు, గాజుల సత్యరాములు, గాజుల శ్రీను, చిలువేరు సత్యనారాయణ, అప్పం తిరుపతయ్య, గుర్రం భద్రయ్య, గాజుల కృష్ణయ్య, బోడ లింగం, మామిడిశెట్టి రవి, చెరుకు రవి, పున్న వెంకటేశ్, మసున మురళీధర్, ఎంగలి యాదగిరి, రఘు, రమేష్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నిర్మూలించడం అందరి బాధ్యత



షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 04) :మనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని షాబాద్ ఏపీఎం నర్సింలు,ప్రజ్వాల ప్రతినిధులు అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ. షాబాద్ ఆధ్వర్యంలో డీఆర్డీఏ మీటింగ్ హాల్ లో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ను జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతిపెద్ద నేరం అని, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీని బారిన పడుతున్నారు, ముఖ్యంగా పేద మధ్య తరగతి వారు, ఉద్యోగం, ప్రేమ పెళ్లి, సినిమా అవకాశాల పేరుతో మోసాలకు గురి అవుతున్నారు, ప్రతి ఒక్కరు దీనిపై అవగాహనా పెంచుకొని అప్రమతంగా ఉండాలని సూచించారు. ప్రతి విలేజ్ ఆర్గనైజషన్ అసిస్టెంట్ తమ పరిధిలోని మహిళలకు, అమ్మాయిలకు అక్రమ రవాణా పై అవగాహనా కల్పించాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇది మానవతా దృక్పతం తో చేయాలనీ, దీని వలన చాలా మంది అమ్మాయిలు రక్షింప బడతారు అని అన్నారు. ఏపీఎం, నర్సింలు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా పై నిర్వహిస్తున్న ఈ శిక్షణను జిల్లా కలెక్టర్ మరియు డీపీ డీఆర్డీఏ ,ఆదేశాల ద్వారా ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి ఈ సమస్యను నిర్మూలించే ఉదేశ్యం తో ఇస్తున్న ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, గ్రామాలలో అన్ని వర్గాల వారికి అవగాహనా కల్పిస్తూ అప్రమతం చేయాలనీ, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేయాలనీ అన్నారు అలాగే మన గ్రామ పరిధిలో ఉండే బలహీన వర్గాల మహిళలు అమ్మాయిల ప్రవర్తన పైన దృష్టి పెట్టాలని, ముఖ్యంగా యువత డ్రగ్స్ సెల్ ఫోన్ మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు, వీరిని రక్షించే బాధ్యత మన అందరిది అని అన్నారు.ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ అన్నారు. మానవ అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రజ్వల సంస్థ గత 28 సంవత్సరాలనుండి లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా పనిచేస్తు 28,600 మంది అమ్మాయిలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగింది. ఈ సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ అవార్డు గ్రహిత డాక్టర్ సునీత కృష్ణన్ గారు సంబంధిత ఐసీడీఎస్, డీఆర్డీఏ, పోలీస్, జ్యూడిషల్, ఎడ్యుకేషన్,డిపార్ట్మెంట్ల ల సహకారంతో పని చేయడం జరుగుతుంది. రంగారెడ్డి జిల్లాలో అన్ని మండలాల లోని విల్లెజీ ఆర్గనైజషన్ అసిస్టెంట్స్ లకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలను నిరహించేలా చేస్తూ ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను ఎలా సంప్రదించలో ఈ శిక్షణలో నేర్చుకోవడం జరుగుతుంది శిక్షణ తో భాగంగా మానవ అక్రమ రవాణా ఎలా జరుగుతుంది, ఎవరు దీనికి గురి అవుతారు, లైంగిక వ్యాపారం లోకి వెళ్లిన అమ్మాయిల పరిస్థితులు ఎలావుంటాయి మరియు సైబర్ ట్రాఫికింగ్ (ఆన్లైన్ మోసాలు)వివరిస్తూ ప్రతి గ్రామంలో సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి,వారి ద్వారా అక్రమ రవాణా సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించాలని మరియు ప్రతి ఒక్కరు ఈ విషయాలపట్ల అప్రమతంగా ఉండాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం లో ప్రజ్వల ప్రతినిధులు అనిల్ కుమార్, అంబర్ సింగ్, మితాలి రాజ్, సిబిఓఎ రవీందర్ కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ ప్రామేష్,శ్రీదేవి,బుగ్గ రాములు,మల్లేష్, బాలరాజు,సునీత మరియు మండలం లోని ఆఫీస్ బెరర్స్, విల్లెజ్ ఆర్గనైజషన్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## డిసిసి అధికారప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ




కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): కడ్తాల్ తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌కమిటి అధికారప్రతినిధి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ మండలకమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీశైలం – హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన నిర్వహించిన కార్యక్రమానికి డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలకు చెందిన కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీనివాస్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి డిసిసి అధికార ప్రతినిధి తన జన్మదిన కేక్‌ను కట్‌చేసి ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై అభిమానంతో వివిధ గ్రామాలు, తాండాల నుండి తరలివచ్చి జన్మదిన వేడుకలు నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులకు శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్ నాయక్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు, శ్రీనివాస్‌రెడ్డి శ్రేయోభిలాషులు బీచ్యనాయక్, వెంకటేష్, జాహంగీర్‌బాబా, లక్ష్మయ్య, హన్మనాయక్, మాలె మల్లేష్, సత్యం యాదవ్, కందికంటి యాదయ్యగౌడ్, బిక్షపతి, యాదగిరిరెడ్డి, లక్కృతినాయక్, చెన్నయ్య, వరికుప్పల రాజు, మంకీ శ్రీను, రమేష్, క్యామ రాజేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, బోస్ రవి, కర్రోల రమేష్,, షాబుద్దీన్, మహేష్, శ్రీకాంత్, ప్రవీణ్, మల్లేష్, రమణ, శ్రీను, రేణు, నరేష్, సురేష్ , రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపల్లి ఆలయంలో చౌదరిగుడకు ధర్మకర్తలుగా అవకాశం ఇవ్వాలి



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04) : శంషాబాద్ మండల పరిధిలోని అమ్మపల్లి సీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధిలో చౌదరి కూడా గ్రామం పాత్ర ఎంతగానో ఉంది గత 2019 వరకు నర్కూడ గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామంగా ఉండేది అందువల్ల సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధిలో చౌదరి గూడెం పాత్ర కీలకంగా ఉందని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసి సోదరుడు గ్రామానికి అమ్మపల్లి దేవాలయంలో ధర్మకర్తలుగా అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే ప్రకాష్ కి వినత పత్రం సమర్పించారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తప్పకుండా తప్పకుండా దిశగా ఆలోచన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ అధ్యక్షులు పవన్ చౌదరిగుడి గ్రామ వాస్తవ్యులు పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డి సేవలు ఆంధ్రప్రదేశ్ ప్రజలు మరులేనివి

### రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జీ కార్తీక్ రెడ్డి



శంషాబాద్, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 04) : ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి గారి 70 జయంతి సందర్భంగా ఘనంగా రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ ఇంద్రా రెడ్డి తనయుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి శంషాబాద్ మండల పరిధిలోని ఫార్మాట్ గ్రామంలో ఇంద్ర రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అన్నారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఇంద్రారెడ్డి సేవలు ఆంధ్రప్రదేశ్లో ప్రజలందరూ గుర్తుంచుకుంటారన్నారు. ఆయన పేదల పెన్నిధిగా నిరంతరం ప్రజల కోసం పాటుపడే నాయకుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మల్కారం పిఏసిఎస్ చైర్మన్ బుర్కుంటా సతీష్, మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, డిసిసిబి కోఆప్షన్ డైరెక్టర్ మోహన్ రావు, నెంబర్ గౌస్ బాయ్, వెంకట్ రెడ్డి హనుమంత్, చిన్న గండు రాజేందర్, భాస్కర్ రమేష్, బాబు, కొమ్మ గోపాల్, ఆంజనేయులు, ప్రశాంత్, లింగం, శ్రీశైలం, బల్లెపురాజు, కొమ్ము జంగారావు, తదితరులు పాల్గొని ఇంద్రా రెడ్డికి ఘనమైన నివాళులర్పించారు.

## ప్రజా సమస్యలపై పోరాడుతాం. డి. కిషన్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(అక్టోబర్ 4) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్న గూడ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సిపిఎం పార్టీ శాఖా మహాసభ కార్యక్రమాన్ని శుక్రవారం పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు.అనంతరం అమరవీరులకు, ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు,తుర్కయంజాల్ మున్సిపాలిటీ పార్టీ కన్వీనర్ డి.కిషన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ మహాసభలు ప్రతి మూడేళ్లకు ఒకసారి నిర్వహిస్తామని తెలిపారు. ఈ మూడేళ్ల కాలంలో పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలు ఇతర కార్యక్రమాలను సమీక్షించుకొని రాబోయే మూడేళ్ల నాటికి భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశిస్తామని అన్నారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న అన్ని రంగాల ప్రజల సమస్యల పైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా రాజీవ్ గృహకల్ప పరిధిలో స్థానికంగా ప్రజలు ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్ల లాంటి సమస్యలతో పాటు అనేకమంది పేద పిల్లలున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బస్సు సౌకర్యం, అంగన్వాడి కేంద్రం, బస్తి దావఖానా వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్థానికంగా డ్రైనేజీ, విద్యుత్, త్రాగునీరులాంటి సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎం. సత్యనారాయణ, ఎంజె ప్రకాష్ కరత్, కొంచెం వెంకటకృష్ణ, ఎ.మాధవరెడ్డి పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**రాజీవ్ గృహకల్ప సిపిఎం పార్టీ నూతన శాఖ ఎన్నిక**




సిపిఎం పార్టీ నూతన కార్యదర్శిగా పల్లె కృష్ణ, కమిటీ సభ్యులుగా నాగయ్య, పిల్లి వెంకటేష్, శ్రీను నాయక్, శివప్రసాద్, భాస్కర్, లక్పతి, సుధాకర్, నరహరి, సైదులు, నరసింహ, కాశీం, నవీన్ తదితరులు ఎన్నికయ్యారు.

## బల్లిజరాళ్ల తండా బీటీ రోడ్లకు భూమి పూజ

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కేశంపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 4): మండలం పరిధిలోని వేములనర్వ గ్రామ పంచాయతీ పరిధిలోని బలిజరాళ్ల తండాకు 65 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వై యాదయ్య యాదవ్, కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూడా వీరేశం మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి సురేష్ రెడ్డి మల్లేష్, శ్రీధర్ రెడ్డి,గిరి యాదవ్ ,పెంటయ్య, రమేష్,భాస్కర్ గౌడ్, గోపాల్, ఆనంద్, నర్సింలు, మల్లయ్య రాఘవేందర్ నర్సింలు, అనసూయమ్మ, వినోద్,రవి, శత్రు, హనుమంత్, పిర్య నాయక్, కిష్టయ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిజిటల్ కార్డు సర్వే పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04) : శంషాబాద్ మండలం పెద్దతుప్రా తండాలో జరుగుతున్న డిజిటల్ కార్డు కుటుంబ సర్వేను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సర్వేలో గ్రామస్తులందరూ తమ కుటుంబ సభ్యుల వివరాలు సిబ్బందికి అందించాలని ఆయన కోరారు. ఈ డిజిటల్ కార్డు ద్వారా భవిష్యత్తులో కుటుంబ సభ్యులకు అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక సులువు అవుతుందని ఆయన అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఈ తండా ఎంపీగా చేశారని, దీంట్లో సాధ్యాసాధ్యాలను పరిశీలించి రాష్ట్రమంతా ఈ డిజిటల్ కార్డులను ప్రవేశపెట్టనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తన్విరాజ్, మండల అధికారులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## పాలమాకుల ముచ్చింతల్ రోడ్డు ప్రజలకు అందుబాటులో తేవాలి



శంషాబాద్, మేజర్ స్యూస్ (అక్టోబర్ 04) : శంషాబాద్ మండలం పాలమాకుల నుండి ముచ్చింతల్ రోడ్డు ను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ని కోరారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లో గల పాలమాకుల నుండి ముచ్చింతల వరకు రోడ్డును అప్పటి ప్రభుత్వం 1 కోటి 49 లక్షలతో రూపాయలు మంజూరు చేసి 2015 జూన్ 13న పనులు ప్రారంభిస్తూ శిలాఫలకం వేసినప్పటికీ ఇప్పటివరకు ఆ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు వెంటనే ఆ రోడ్డును నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని కోరారు. ఈ రోడ్డు ప్రజలకు అందుబాటు లేకపోవడంతో చిన్న తుప్పర పెద్ద తుప్పర నుండి పోవాలంటే ఏడు కిలోమీటర్లు అవుతుంది ఇటు మదనపల్లి నుంచి పోవాలంటే ఆరు కిలోమీటర్లు ఎక్కువవుతుంది దయచేసి ప్రభుత్వం వారు కోటి నలభై తొమ్మిది లక్షల రూపాయలు ఈ రోడ్డు కోసం మంజూరైనటువంటి డబ్బులను కేటాయించి ఈ రోడ్డు నిర్మాణం వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందన్నారు.